95 NEWS
ప్రతిక్షణం ప్రజాక్షేమం కోసం
ఎలక్ట్రానిక్ మీడియా
తెలంగాణ , ఆంధ్ర ప్రదేశ్

# 95 న్యూస్ పేపర్

ఎడిటర్ :ఎస్ కె. సిరాజుల్

సంపుటి 02 సంచిక 196

శనివారం, సెప్టెంబర్ 6, 2025 పేజీలు:8 వెల 2రూ.




- విద్యాశాఖకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నానని, స్వయంగా పర్యవేక్షిస్తూ సమస్యలు పరిష్కరిస్తున్నానని సీఎం చెప్పారు.
- రాష్ట్రానికి నూతన విద్యా విధానం అవసరమని తెలిపారు.
- ప్రభుత్వ పాఠశాలల్లో నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ తరగతులను ప్రారంభించారు.
- ప్రైవేట్ స్కూల్స్ కంటే నాణ్యమైన విద్య అందిస్తామని ప్రతిజ్ఞ చేశారు.
- ప్రతి సంవత్సరం 200 మంది ఉపాధ్యాయులను విదేశాలకు పంపి, అక్కడి విద్యా విధానాలను అధ్యయనం చేసేలా ప్రోత్సహిస్తామని హామీ ఇచ్చారు.
- టీచర్లు బాగా పని చేస్తే తాను కూడా రెండోసారి ముఖ్యమంత్రి కావాలని అనుకుంటున్నానని, తాను ఫామ్ హౌస్‌లో పడుకోనని, విద్యాభివృద్ధికి టీచర్లతో కలిసి కష్టపడతానని పేర్కొన్నారు.



# తెలంగాణకు నూతన విద్యా విధానం కావాలి: సీఎం రేవంత్‌రెడ్డి



మాదాపూర్: విద్యారంగాన్ని గత ప్రభుత్వం వ్యాపారంగా మార్చుకుందని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. గత ప్రభుత్వంలో నూతన నియామకాలు లేవని ఆరోపించారు. గొప్ప చరిత్ర కలిగిన ఉస్మానియా యూనివర్సిటీ మూతపడే పరిస్థితికి వచ్చిందన్నారు. హైదరాబాద్‌లోని మాదాపూర్ శిల్పకళావేదికలో నిర్వహించిన గురుపూజోత్సవ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గురుపూజోత్సవ కార్యక్రమానికి రావడం సంతోషంగా ఉందన్నారు. విద్యాశాఖ అత్యంత ప్రాధాన్యతతో కూడుకున్నదని, విద్యాశాఖను స్వయంగా పర్యవేక్షిస్తూ ప్రతిసమస్యను పరిష్కరిస్తున్నానని చెప్పారు. విద్యాశాఖలో ఎన్నో సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరముందని, తెలంగాణకు నూతన విద్యా విధానం కావాలని తెలిపారు.
ప్రభుత్వ పాఠశాలల్లోనూ నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ తరగతులు బోధిస్తున్నట్లు చెప్పారు. “ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్ల కంటే నాణ్యమైన విద్య అందిస్తామని ప్రతిజ్ఞ చేద్దాం. ఏటా 200 మంది టీచర్లను విదేశాలకు పంపి.. అక్కడి విద్యా విధానం అధ్యయనం చేసేలా ప్రోత్సహిస్తాం.

వివరాలు 2 లో..

## నేటి నిమజ్జనానికి భారీగా ఏర్పాట్లు

- ట్యాం బండ్ పరిసరాల్లో భారీగా బందోబస్తు
- విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు
- ఉదయం ఆరు నుంచి నిమజ్జనం ప్రారంభం
- ప్రధాన రూట్లలో ట్రాఫిక్ ఆంక్షలు కొనసాగింపు
- చివరి రోజు ఖైరతాబాద్‌కు పోటెత్తిన జనం



2 లో

## దేశంలోనే గణేశ్ ఉత్సవాలకు ఖైరతాబాద్ ప్రసిద్ధి



2 లో

## మహా నిమజ్జనం.. సర్వం సిద్ధం



హైదరాబాద్: లంబోదరుడి నిమజ్జనోత్సవానికి నగరం ముస్తాబైంది. మహా నగరంలో గణేశ్ నిమజ్జనాన్ని అంగరంగవైభవంగా నిర్వహించేందుకు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసింది. రూ.54 కోట్లతో నగరవ్యాప్తంగా నిమజ్జనం జరిగే ప్రాంతాల్లో మౌలిక సదుపాయలు కల్పించింది. గణేశ్ ఉత్సవ సమితులతో సమన్వయం చేసుకుంటూ నిమజ్జనం జరిగే హుస్సేన్ సాగర్, ట్యాంక్ బండ్, నెక్లెస్ రోడ్, ఎన్టీఆర్ మార్గ్ తోపాటు 20 ప్రధాన చెరువులు, 74 కృత్రిమ కొలనుల వద్ద ఏర్పాట్లు చేసింది. ఇప్పటికే గ్రేటర్ పరిధిలో దాదాపు లక్షా 50 వేల విగ్రహాలు నిమజ్జనం కాగా.. రేపటి మహాక్రతువులో ఖైరతాబాద్,

2 లో

## ఎమ్మెల్యేలు కోరుకుంటే..

### మళ్లీ రేవంత్‌రెడ్డే సీఎం: మహేశ్‌కుమార్ గౌడ్




హైదరాబాద్: బూత్ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేస్తున్నట్లు తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. కార్యకర్తలను కూడా పార్టీ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేస్తున్నామన్నారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. కామారెడ్డిలో బహిరంగ సభ ఏర్పాటుకు సీఎం ఆదేశాలతో సన్నాహాలు చేస్తున్నట్లు చెప్పారు. “ వచ్చే ఎన్నికల్లో రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలోనే ముందుకు వెళ్తాం. ఎమ్మెల్యేలు కోరుకుంటే రేవంత్‌రెడ్డే మళ్లీ సీఎం అవుతారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను కలుపుకొని వెళ్తున్నాం. క్రమశిక్షణ విషయంలోనూ ఎక్కడా రాజీపడటం లేదు. కాళేశ్వరంపై సీబీఐ విచారణ నిష్పక్షపాతంగా నిర్వహించాలి. సీబీఐలో కొంత లొసుగులు ఉన్నాయి. అది వాస్తవం” అని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు.

## భద్రాచలం లాడ్జిలో పురుగుల మందు తాగి.. బాలిక, యువకుడి ఆత్మహత్య!



భద్రాచలం: భద్రాచలంలోని ప్రైవేట్ లాడ్జిలో పురుగుల మందుతాగిన యువకుడితో పాటు బాలిక మృతిచెందడం కలకలం రేపింది.

2 లో

## తెలంగాణ హైకోర్టులో న్యాయమూర్తిపై కక్షిదారు దురుసు ప్రవర్తన



2 లో

## 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ వైపు

# తెలంగాణ అడుగులు

### డిప్యూటీ సీఎం భట్టి




- తెలంగాణ రాష్ట్రం మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా వేగంగా ఎదుగుతోందని ఆయన పేర్కొన్నారు.
- విద్యపై ప్రభుత్వం అసాధారణ పెట్టుబడులు పెడుతుందని, ఇది రాష్ట్ర అభివృద్ధికి దోహదపడుతుందని చెప్పారు.
- రాష్ట్ర విద్యార్థులకు ఉచితంగా ప్రపంచస్థాయి విద్య అందించడానికి ‘యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్’ ప్రారంభిస్తున్నామని తెలిపారు. ఒక్కో పాఠశాలను 200 కోట్లతో 25 ఎకరాల విస్తీర్ణంలో నిర్మిస్తున్నామని, రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే 104 పాఠశాలల నిర్మాణం ప్రారంభించినట్లు వివరించారు.

2 లో

# తెలంగాణకు నూతన విద్యా విధానం కావాలి: సీఎం రేవంత్‌రెడ్డి

మొదటిపేజీ తరువాయి
దిల్లీలో కేజ్రీవాల్ రెండోసారి సీఎం కావడానికి ఆయన చేసిన విద్యాభివృద్ధే కారణం. నాకూ స్వార్థం ఉంది. టీచర్లు బాగా పని చేస్తే నేనూ రెండోసారి సీఎం అవ్వాలనుకుంటున్నా. మీతోపాటే నేనూ కష్టపడతా. నేను ఫామ్ హౌస్‌లో పడుకుంటా.. మళ్లీ సీఎంను చేయండి అని అనట్లేదు. విద్యాభివృద్ధి కోసం టీచర్లు ఎక్కడికి రమ్మంటే అక్కడికి వస్తా. ఐటీఐలు అప్‌డేట్ చేసి అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్‌గా మార్చాం. ఏటీసీలో టాటా కంపెనీ కల్పించిన సదుపాయాలు చూస్తే నాకే మతిపోయింది. 140 కోట్ల మంది జనాభా ఉన్న భారత్.. ఒలింపిక్స్‌లో ఒక్క స్వర్ణం సాధించలేదు. దక్షిణ కొరియాలో ఒక్క యూనివర్సిటీకి చెందిన వారే 16 స్వర్ణపతకాలు సాధించారు. మట్టిలో మాణిక్యాలను వెలికితీయండి. వారికి ప్రభుత్వమే అన్ని సదుపాయాలు కల్పిస్తుంది. క్రీడల్లో రాణించిన క్రికెటర్ సిరాజ్, బాక్సర్ నిఖత్ జరీన్ డీఎస్పీ అయ్యారు" అని రేవంత్ తెలిపారు.

"చాలా చోట్ల కేజీ టూ పీజీ వరకు ఉచిత విద్య అందడం లేదు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉపాధ్యాయులు క్రియాశీలక పాత్ర పోషించారు. ప్రతి గ్రామానికి జై తెలంగాణ నినాదాన్ని చేరవేసింది ఉపాధ్యాయులే. జయజయహే తెలంగాణ గీతాన్ని ఆలపించేలా చేశారు. రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన ఉపాధ్యాయులు తమ సమస్యలను ఏ విధంగా పరిష్కరించుకున్నారు? నేనూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకొనే ఈ స్థాయికి వచ్చాను. గతంలో గురుపూజోత్సవం ఎప్పుడైనా జరిగిందా..? అందులో సీఎం పాల్గొన్నారా? తెలంగాణ పునర్నిర్మాణంలో టీచర్ల సహకారం కావాలి. పిల్లలు ఎక్కువ సమయం టీచర్ల వద్దే ఉంటారు. పిల్లలతో కలిసే టీచర్ల మధ్యాహ్న భోజనం చేయాలి. వర్సిటీలకు వీసీలను నియమించడానికి గత ప్రభుత్వానికి తీరిక లేదు. ప్రస్తుతం ప్రభుత్వం, టీచర్ల చొరవతో కొత్తగా 3 లక్షల మంది ప్రభుత్వ పాఠశాలల్లో చేరారు. ప్రైవేట్ స్కూళ్ల టీచర్ల కంటే.. ప్రభుత్వ టీచర్లకు నైపుణ్యం ఎక్కువ. వివాదాస్పదమైన విద్యాశాఖ తీసుకోవద్దని నాకు కొందరు సూచించారు. అయినా వినకుండా ఈ శాఖను నా వద్దే ఉంచుకున్నా"అని

# సంపాదకీయం

## అమెరికా ఆధిపత్యం నిలిచేనా

చరిత్ర అనేది ఒక నిరంతర చైతన్య వాహిని. కఠినమైన న్యాయమూర్తి. ఎవరిపైనా పక్షపాతం చూపదు, ఎవరినీ కనికరించదు. ఎంతో గొప్పవారమని ఎవరు భావించినా, తామే శాశ్వత పాలకులమని, ఎప్పటికీ అధినాథులమని ఎవరు అనుకున్నా చరిత్ర ఎప్పుడూ అటువంటి వారికి ఒక గట్టి పాఠం నేర్పింది. అధికారం, సంపదతో పాటు మరేదీ శాశ్వతం కాదని చరిత్రలో పదే పదే రుజువయింది. ఇవి ఎప్పటికీ మరచిపోకూడని పాఠాలు. ఆ సత్యాలు వర్తమాన ప్రపంచానికి, ముఖ్యంగా నేటి అమెరికాకు వర్తిస్తాయి. వంద సంవత్సరాల క్రితం గ్రేట్ బ్రిటన్ సమస్త ప్రపంచానికి ఏకైక నాయకి. ప్రపంచ సంపదలో ఆ దేశానికి 20శాతం కంటే ఎక్కువ వాటా ఉండేది. మానవాళిలో నాలుగో వంతుకు పైగా జనాభా బ్రిటిష్ సామ్రాజ్య పాలనలో ఉండేది. వినూత్న వాణిజ్యాలు, కొత్త పరిశ్రమలు, నవ సాంకేతికతలు సమస్తమూ అన్నీ బ్రిటన్ నుండే ప్రభవించినట్టుండేవి. సప్త సముద్రాలపై బ్రిటిష్ నౌకాదళ సర్వాధిపత్యం తిరుగులేకుండా ఉండేది. లండన్‌లో తీసుకున్న నిర్ణయాలు దేశదేశాల భవిష్యత్తును మార్చేవి. 'బ్రిటిష్ సామ్రాజ్యంలో సూర్యుడు ఎప్పుడూ అస్తమించడు' అనేది కేవలం మాట కాదు, వాస్తవం. అయితే ఇరవయో శతాబ్ది పూర్వార్ధంలో సంభవించిన రెండు ప్రపంచ యుద్ధాలు బ్రిటన్‌ను గట్టిగా కుదిపేశాయి. ఆ యుద్ధాల వలన బ్రిటన్ సిరిసంపదలు అడుగంటిపోయాయి. రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్య పాలకుల ఆత్మవిశ్వాసం దెబ్బతిన్నది. వలస దేశాల్లో స్వాతంత్ర్య ఉద్యమాలు ఉధృతమయ్యాయి. తొలుత భారత్ విముక్తమయింది. ఆ తరువాత ఆసియా, ఆఫ్రికా దేశాలు క్రమంగా స్వతంత్ర రాజ్యాలుగా ఆవిర్భవించాయి. 20వ శతాబ్దం మధ్య నాటికే బ్రిటన్ ఒక సాధారణ యూరోపియన్ దేశంగా మారిపోయింది. ఇప్పటికీ అలాగే మిగిలిపోయి ఉంది. ఒకప్పుడు ప్రపంచాన్ని పాలించిన బ్రిటన్, నేడు తన గత చరిత్ర జ్ఞాపకాలతో కాలాన్ని నెట్టుకొస్తున్నది.

రెండు శతాబ్దాల క్రితం యూరప్ ఖండంలో ఫ్రాన్స్ అత్యంత శక్తిమంతమైన దేశంగా వెలిగింది. నెపోలియన్ చక్రవర్తి సైన్యాలు యూరప్ అంతటినీ జయించాయి. నెపోలియన్ అజేయుడని భావించేవారు. ఫ్రెంచ్ సంస్కృతి, కళలు, భాష సమస్త ప్రపంచాన్నీ ఆకర్షించాయి. తన పాలన శాశ్వతమని నెపోలియన్ విశ్వసించాడు. ఆ వివేకరాహిత్యమే అతడిని దెబ్బ తీసింది. నిరంతర యుద్ధాలు ఫ్రాన్స్ ఆర్థిక వనరులను హరించివేశాయి. బ్రిటన్, ఇతర యూరోపియన్ దేశాలు సమైక్యంగా నెపోలియన్‌పై దండెత్తాయి. చివరికి అతడిని ఓడించి, ఒక సుదూర దీవిలో ఒంటరిగా బంధించాయి. ఫ్రాన్స్ ఆధిపత్యం తగ్గిపోయింది. ఆ తరువాత కూడా ఫ్రాన్స్ సాటిలేని ఒక సాంస్కృతిక, ఆర్థిక శక్తిగా నిలిచినా, సామ్రాజ్యాధిపత్యాన్ని మాత్రం కోల్పోయింది. నాలుగు శతాబ్దాల క్రితం స్పెయిన్ ప్రపంచ సముద్రాలపై తిరుగులేని ఆధిపత్యం చెలాయించింది. ఆసియాలోని ఫిలిప్పీన్స్‌లో మనీలా నుంచి ఉత్తర అమెరికాలోని మెక్సికో వరకూ సువిశాల భూభాగాలు స్పెయిన్ పాలనలో ఉండేవి. వెండి, బంగారం, సుగంధ ద్రవ్యాలు, పట్టుతో నిండిన నౌకలు తరలివచ్చేవి. స్పానిష్ రాజవంశం తమ పాలన దేవదత్తమని, శాశ్వతమని నమ్మింది. కానీ తన సంపదను సరైన విధంగా ఉపయోగించలేదు. మితిమీరిన ఖర్చులు చేసింది. ప్రబలిపోయిన మత అసహనం, యుద్ధాలు, దోపిడీలు... ఇవన్నీ స్పెయిన్ శక్తి సామర్థ్యాలను క్రమంగా క్షీణింపచేశాయి. 19వ శతాబ్దంలో లాటిన్ అమెరికా దేశాలు స్పెయిన్ వలస పాలన నుంచి స్వాతంత్ర్యం సాధించాయి. ఒకప్పుడు బంగారం, వెండి నిల్వలతో మెరిసిన స్పెయిన్ సామ్రాజ్యాన్ని కోల్పోయిన తరువాత యూరప్‌లో ఒక సాధారణ దేశంగా మిగిలిపోయింది. బ్రిటన్, ఫ్రాన్స్, స్పెయిన్%-% ఈ మూడు దేశాల పతనం వెనక ఒకే కారణం ఉన్నది%-% తాము శాశ్వతమని నమ్మడం. బ్రిటన్ తన పాలనా విధానమే ఉత్తమమని భావించింది. ఫ్రాన్స్ తన సైన్యం ఎప్పటికీ అజేయమని అనుకుంది. స్పెయిన్ తన బంగారం ఎప్పటికీ తరుగదని విశ్వసించింది. అయితే కాలం అన్నది ఎవరి కోసం ఆగదు. చరిత్ర ముందుకు సాగిపోయింది. ప్రతి సామ్రాజ్యం ఎప్పటికైనా కూలిపోతుందనే సత్యాన్ని స్పెయిన్, ఫ్రాన్స్, బ్రిటన్ చరిత్ర రుజువు చేసింది.

ప్రస్తుత ప్రపంచంలో ఏకైక అగ్రరాజ్యంగా పేరుబడిన అమెరికా కూడా నెమ్మదిగా గతించిన సామ్రాజ్యాల బాటలో నడుస్తున్నది. ఇరవయో శతాబ్దం తొలినాళ్ల నుంచి ఇప్పటి వరకు అమెరికా తిరుగులేని ఆర్థిక, సైనిక శక్తిగా, సాంకేతిక ఆవిష్కరణలలో అగ్రగామిగా వెలుగొందింది. డాలర్‌ను ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ప్రధాన కరెన్సీగా మార్చి, ఇతర దేశాలపై తన ప్రభావాన్ని చూపుతున్నది. అత్యుత్తమ విశ్వవిద్యాలయాలు, పరిశోధనా సంస్థలు, ప్రతిభావంతులను ఆకర్షించే అవకాశాలు అన్నీ అమెరికాలోనే కేంద్రీకృతమయ్యాయి. అంతేకాదు, అనేక దేశాల్లో సైనిక స్థావరాలను నెలకొల్పి తన కుయుక్తిని ప్రదర్శిస్తున్నది. ప్రపంచ నాయకత్వం తనకు మాత్రమే సొంతం అనే అహంభావాన్ని సుదీర్ఘ కాలంగా కొనసాగిస్తున్నది. అయితే కాలం మారింది. అంతర్గతంగా, బాహ్యంగా అమెరికా ఇప్పుడు అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నది. దేశీయంగా రాజకీయ అస్థిరత పెరిగిపోతున్నది. పార్టీ విభేదాలు, విధానాల్లో అస్పష్టత, ప్రజల్లో అసంతృప్తి పెరుగుతున్నాయి. ధనిక%-%పేదల మధ్య అసమానతలు ఆందోళనకర స్థాయికి చేరాయి. జాత్యహంకారం, వర్ణ వివక్ష ఇంకా పూర్తిగా అంతరించలేదు. ఫలితంగా, అమెరికా ప్రజలు ఎన్నడూ లేని విధంగా తమ ప్రభుత్వాలపై నమ్మకం కోల్పోతున్నారు. విదేశీ సంబంధాలలో కూడా అమెరికా పరిస్థితి మునుపటిలా లేదు. చైనా, భారత్, బ్రెజిల్, టర్కీ మొదలైన దేశాలు వేగంగా ఎదుగుతున్నాయి. సాంకేతిక రంగంలో కొత్త ఆవిష్కరణలు పాశ్చాత్య దేశాలకు మాత్రమే పరిమితం కాకుండా ఆసియా, లాటిన్ అమెరికా, ఆఫ్రికా దేశాల్లో కూడా జరుగుతున్నాయి. ఒకప్పుడు అమెరికా చెప్పిన మాటే తుది నిర్ణయంగా ఉండేది. అయితే ఇప్పుడు అంతర్జాతీయ

# మహా నిమజ్జనం.. సర్వం సిద్ధం

మొదటిపేజీ తరువాయి
బాలాపూర్ గణేశ్‌లతో సహా దాదాపు 50 వేలకుపైగా విగ్రహాలు నిమజ్జనం కానున్నాయి. ఇందుకోసం జీహెచ్ఎంసీ, పోలీసు, రెవెన్యూ, విద్యుత్ సహా వివిధ శాఖలతో ప్రభుత్వం పక్కాగా ఏర్పాట్లు చేసింది. 15 వేల మంది సిబ్బందితో గణేశ్ నిమజ్జనానికి సిద్ధమైన బల్దియా... 134 క్రేన్లు, 259 మొబైల్ క్రేన్లు ఏర్పాటు చేసింది. హుస్సేన్ సాగర్ చుట్టూ నిమజ్జనం సాఫీగా, వేగంగా జరిగేలా 11 పెద్ద క్రేన్లతో సహా 40క్రేన్‌లను భక్తులకు అందుబాటులో ఉంచింది. ఎన్టీఆర్ మార్గ్ లోని క్రేన్ నెంబర్ 4 వద్ద ఖైరతాబాద్ మహాగణపతి నిమజ్జనం జరగనుండగా... ట్యాంక్ బండ్ వైపు ఏర్పాటు చేసిన క్రేన్ వద్ద బాలాపూర్ గణేశ్ నిమజ్జనం చేయనున్నారు. నగరవ్యాప్తంగా సుమారు 303 కిలోమీటర్ల మేర ఊరేగింపుగా గణనాథులు హుస్సేన్ సాగర్‌కు తరలిరానున్నారు. ఊరేగింపు దారిలో ఎలాంటి ఆటంకాలు కలగకుండా ముందస్తుగానే 160 యాక్షన్ టీమ్‌లను సిద్ధం చేసిన జీహెచ్ఎంసీ... ఆ మార్గంలో దాదాపు 56,187 తాత్కాలిక లైట్లను అమర్చింది. మరోవైపు స్వచ్ఛతకు పెద్దపీట వేస్తూ ఎప్పటికప్పుడు వ్యర్థాలను తొలగించేలా పెద్ద సంఖ్యలో పారిశుద్ధ్య కార్మికులను రంగంలోకి దింపింది. సుమారు 3 వేల మంది కార్మికులు వ్యర్థాల తొలగింపులో నిమగ్నమయ్యారు. 125 జేసీబీలు, 102 మినీ టిప్పర్ల ద్వారా ఎప్పటికప్పుడు వ్యర్థాలను తొలగిస్తూ జవహర్ నగర్ డంపింగ్ యార్డుకు తరలిస్తున్నారు. అలాగే హైడ్రా, పర్యాటక శాఖల సమన్వయంతో హుస్సేన్ సాగర్‌లో 9 బోట్లు, 200 మంది గజ ఈతగాళ్లను కూడా సిద్ధం చేశారు. పోలీసు శాఖ సహకారంతో 13 కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేసి నిమజ్జానికి తరలివచ్చే భక్తులు, సందర్శకులకు ఎలాంటి ఇబ్బందిలేకుండా చూసేలా ఏర్పాట్లు చేశారు.

హుస్సేన్ సాగర్ చుట్టూ నిమజ్జన ఏర్పాట్లను హైదరాబాద్ జిల్లా ఇంఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. మేయర్ విజయలక్ష్మి, ఎమ్మెల్సీ వెంకట్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్‌తో కలిసి ట్యాంక్ బండ్, ఎన్టీఆర్ మార్గ్‌లో పరిశీలించిన పొన్నం.. అంగరంగ వైభవంగా నిమజ్జనాలు జరిగేలా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకత్వంలో జీహెచ్ఎంసీ, పోలీసు శాఖలు అన్ని విభాగాలతో ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం జరిగేలా ఏర్పాట్లు చేసినట్లు పొన్నం వివరించారు. ఖైరతాబాద్, బాలాపూర్ గణనాథుల శోభాయాత్రలు సాఫీగా సాగేందుకు ఊరేగింపు మార్గంలో రోడ్ల మరమ్మతులు పూర్తయ్యాయని, ఖైరతాబాద్ మహాగణపతి నిమజ్జనం వీలైనంత త్వరగా జరిగేలా చూస్తామని పొన్నం తెలిపారు.

## తెలంగాణ హైకోర్టులో న్యాయమూర్తిపై కక్షిదారు దురుసు ప్రవర్తన

మొదటిపేజీ తరువాయి
హైదరాబాద్: రివ్యూ పిటిషన్‌లో తీర్పు వెలువరించట్లేదంటూ.. కోర్టు హాలులో న్యాయమూర్తి పట్ల కక్షిదారు దురుసుగా ప్రవర్తించిన సంఘటన గురువారం హైకోర్టులో చోటుచేసుకుంది. ఒక సివిల్ వివాదంపై అంబర్‌పేటకు చెందిన బి.చెన్నకృష్ణారెడ్డి హైకోర్టులో అప్పీలు దాఖలు చేసి స్టే పొందారు. 18 ఏళ్ల తరువాత దీనిపై విచారించిన జస్టిస్ నగేశ్ భీమపాక అప్పీలును కొట్టివేయగా, కక్షిదారు మరోసారి రివ్యూ పిటిషన్ దాఖలు చేశారు. ఇటీవల చెన్నకృష్ణారెడ్డి.. అనుమతి లేకుండా నేరుగా న్యాయమూర్తి ఛాంబర్‌లోకి వెళ్లి 'అప్పీల్‌ను ఎలా కొట్టివేస్తారు, రివ్యూ పిటిషన్‌లో ఎందుకు తీర్పు ఇవ్వర'ని ప్రశ్నించారు. న్యాయమూర్తి ఛాంబర్‌లోకి కక్షిదారు రాకూడదని, కేసు గురించి మాట్లాడకూడదని జస్టిస్ నగేశ్ భీమపాక వారిస్తున్నా.. చెన్నకృష్ణారెడ్డి దురుసుగా వ్యవహరించారు. దీంతో న్యాయమూర్తి ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. కేసును ఓపెన్ కోర్టులో వింటానని ఆయనను బయటికి పంపి గురువారం విచారణ చేపట్టారు. కేసును తనకు తానే వాదించుకుంటున్న చెన్నకృష్ణారెడ్డి రివ్యూ పిటిషన్‌లో ఎందుకు తీర్పు వెలువరించరంటూ న్యాయమూర్తినే ప్రశ్నించారు. తన రివ్యూ పిటిషన్‌లో ఉత్తర్వులు జారీ చేయాలంటూ బెదిరింపు ధోరణికి పాల్పడ్డారు. దీనిపై న్యాయమూర్తి ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. కక్షిదారు వయసు రీత్యా దీన్ని కోర్టు ధిక్కరణగా పరిగణించడం లేదని, ఈ కేసు విచారణ నుంచి తాను వైదొలుగుతున్నానని ప్రకటించారు. ఈ ఫైలును ప్రధాన న్యాయమూర్తి ముందుంచాలని రిజిస్ట్రీని ఆదేశించారు.

## దేశంలోనే గణేశ్ ఉత్సవాలకు ఖైరతాబాద్ ప్రసిద్ధి



మొదటిపేజీ తరువాయి
హైదరాబాద్: ఖైరతాబాద్ మహాగణపతి ని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి దర్శించుకున్నారు. స్వామివారికి సీఎం ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలను స్వీకరించారు. అనంతరం రేవంత్‌రెడ్డి మాట్లాడారు.

"71 ఏళ్ల క్రితం గణేశ్ ఉత్సవ సమితి ఒకే ఒక్క అడుగు గణేశుడిని ప్రతిష్ఠించుకుని ఉత్సవాలను ప్రారంభించింది. దేశంలోనే గణేశ్ ఉత్సవాలకు ఖైరతాబాద్ ప్రసిద్ధి చెందింది. ఒక్కసారి నిర్వహణే కష్టమైన ఈరోజుల్లో ఎన్ని ఇబ్బందులు వచ్చినా వాటిని తట్టుకుంటూ ఖైరతాబాద్ గణేశ్ ఉత్సవ సమితి ఉత్సవాలను కొనసాగిస్తోంది. గతంలో పీసీసీ అధ్యక్షుడిగా, ఇప్పుడు సీఎంగా ఈ ఉత్సవాల్లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉంది. రాష్ట్రంలో గణేశ్ మండపాలకు ప్రభుత్వం ఉచిత విద్యుత్ అందించింది. ప్రజాప్రతినిధులు, అధికారుల సహకారంతో ఎక్కడా సమస్యలు లేకుండా ఉత్సవాలను పూర్తిచేసుకున్నాం. ఉత్సవాలను విజయవంతంగా ముగించిన గణేశ్ ఉత్సవ సమితి సభ్యులను అభినందిస్తున్నా. రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఉత్సవ సమితికి అన్ని విధాలుగా సహకారం అందిస్తాం" అని రేవంత్‌రెడ్డి అన్నారు.

## నేటి నిమజ్జనానికి భారీగా ఏర్పాట్లు

మొదటిపేజీ తరువాయి
వినాయక చవితి ఉత్సవాల ముగింపు సందర్భంగా నిమజ్జనానికి భారీగా ఏర్పాట్లు చేశారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరక్కుండా పక్కాగా ఏర్పాట్లు చేపట్టారు. ట్యాం బండ్ పరిసరాల్లో క్రేన్లు సిద్ధంగా ఉన్నాయి. పోలీసులు బందోబస్తు కోసం రంగంలోకి దిగారు. శనివారం ఉదయం 6 గంటల నుంచి ఆదివారం ఉదయం 10 గంటల వరకు హైదరాబాద్‌లో నిమజ్జన కార్యక్రమం జరగనుంది. ఈ నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఉండేందుకు నగరంలోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ పోలీసులు ఆంక్షలు విధించారు. నగరవాసులు.. పోలీసులకు సహకరించి, ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని సూచించారు. నిమజ్జనం కోసం 10 బేబీ పాండ్లు, 8 పోర్టబుల్ వాటర్ ట్యాంక్‌లు, 8 ఎక్స్కవేషన్ పాండ్లను ప్రభుత్వం ఏర్పాటు- చేసింది. నిమజ్జనం సమయం లో కరెంట్ పోకుండా, భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా విద్యుత్ శాఖ పకడ్బందీ చర్యలు చేపట్టింది. 10 అడుగుల కంటే ఎక్కువ ఎత్తున్న విగ్రహాల వెంట ఒక విద్యుత్ శాఖ అధికారి ఉండనున్నారు. వినాయక నిమజ్జనం పోలీసులకు ఛాలెంజింగ్ అని హైదరాబాద్ ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయల్ డేవిస్ అన్నారు. నిమజ్జనం ఏర్పాట్లపై ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. నిమజ్జనం సందర్భంగా ట్రాఫిక్ చాలా కీలకమని, అందుకే నెల ముందు నుంచే ఏర్పాట్లు- చేసినట్టు చెప్పారు. ఆర్అండ్‌బీ, సమాచారశాఖ, జీహెచ్ఎంసీ, ఆర్టీసీ, రవాణా, విద్యుత్ శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటున్నామని తెలిపారు. శనివారం ఉదయం 6గంటలకు ఖైరతాబాద్ గణేశ్ నిమజ్జనం ప్రారంభమై.. మధ్యాహ్నం 2గంటలకు పూర్తయ్యే అవకాశముంది. నిమజ్జన కార్యక్రమంలో సుమారు 10లక్షల మంది పాల్గొంటారని అంచనా. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అన్ని ఏర్పాట్లు- చేశాం. 3,200 మంది ట్రాఫిక్ పోలీసులు రెండు షిఫ్టుల్లో పనిచేస్తున్నారు. నిమజ్జనంలో పాల్గొనే భక్తులు ప్రజారవాణాను ఎక్కువగా ఉపయోగించు
కోవాలని సీపీ తెలిపారు. గణేష్ నిమజ్జనాల కోసం నెల రోజుల ముందునుంచే రూట్ సర్వే చేసి ఆయా విభాగాలకు అవసరమైన సూచనలు ముందుగానే చేశామని తెలిపారు. విగ్రహాలు అమ్మే దూల్ పేట్ లాంటి ప్రాంతాల్లో కూడా ప్రణాళికా బద్ధంగా ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చర్యలు తీసుకున్నట్లు- చెప్పారు. ఈ సారి వినాయక నిమజ్జనాలకు పది వేల పైగా టస్కర్ వాహనాలు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. పది లక్షల మంది భక్తులు నిమజ్జనంలో పాల్గొనే అవకాశం ఉందని తెలిపారు. శనివార ఉదయం ఆరు గంటలకు బడా గణేష్ శోభాయాత్ర స్టార్ట్ అవుతుందని తెలిపారు. నాలుగో నెంబర్ క్రేన్ వద్ద 12 గంటల వరకు నిమజ్జనం పూర్తయ్యే అవకాశం ఉందన్నారు. బడా గణేష్ నిమజ్జనం చూడటానికి వచ్చేవారు వ్యక్తిగత వాహనాలు కాకుండా ప్రజా రవాణా వినియోగించాలని కోరారు. నిమజ్జనానికి వచ్చే వాహనాల కోసం ఎన్టీఆర్ స్టేడియం, కట్టమైసమ్మ దేవాలయం, పబ్లిక్ గార్డెన్స్, బుద్ధభవన్ వెనుక, ఆదర్శనగర్, బీఆర్కే భవన్, ఖైరతాబాద్ ::÷ూ స్టేషన్ తదితర ప్రాంతాలలో పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు- చేసినట్లు- తెలిపారు.

వినాయక విగ్రహాలు వచ్చే రూట్లో ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయని.. భక్తులు, వాహనదారులు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకోవాలని సూచించారు. బాలాపూర్ నుంచి వచ్చే ప్రధాన శోభాయాత్ర చార్మినార్, అబిడ్స్, లిబర్టీ, ట్యాంక్ బండ్ మీదుగా నెక్లెస్ రోడ్ వైపు వెళ్తుందని తెలిపారు. ఆయా రూట్లో జనరల్ ట్రాఫిక్ అనుమతి ఉండదని చెప్పారు. ఇక సికింద్రాబాద్ నుంచి వచ్చే విగ్రహాలు ప్యాటీ-÷-న, పారడైజ్, రాణిగంజ్, కర్బలామైదాన్ నుంచి ట్యాంక్ బండ్ కు చేరుకుంటాయని చెప్పారు. టోలిచౌకీ, మెహిదీపట్నం నుంచి వచ్చేవి ఖైరతాబాద్ మీదుగా నెక్లెస్ రోడ్ చేరుకుంటాయని అన్నారు. టప్పచబుత్ర, ఆసిఫ్ నగర్ నుంచి వచ్చే విగ్రహాలకు ఎంజే మార్కెట్లోకి మాత్రమే అనుమతి ఉంటుందని తెలిపారు. నిమజ్జనం సందర్భంగా ప్రధాన నిమజ్జన రూట్లలో సాధారణ వాహనాల రాకపోకలను పూర్తిగా నిలిపివేయనున్నట్లు- తెలిపారు సీపీ జోయల్ డేవిస్. సౌత్ ఈస్ట్ జోన్ కేశవగిరి, చాంద్రాయణగుట్ట, మూసారాంబాగ్, చంచల్ గూడ ప్రాంతాల నుంచి వచ్చే వాహనాలకు మళ్లింపులు ఉంటాయని తెపారు. అలియాబాద్,

## భద్రాచలం లాడ్జిలో పురుగుల మందు తాగి.. బాలిక, యువకుడి ఆత్మహత్య!

మొదటిపేజీ తరువాయి
పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అశ్వాపురం మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలిక, కుకునూరు మండలంలోని ఓ గ్రామానికి చెందిన యువకుడు గురువారం లాడ్జిలో బస చేశారు. శుక్రవారం ఉదయం వీరు పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. వెంటనే వారిని ప్రభుత్వాసుపత్రికి తరలించగా యువకుడు మృతిచెందాడు. అనంతరం ఐసీయూలో చికిత్స పొందుతూ బాలిక చనిపోయింది.

యువకుడికి గతంలోనే వివాహం జరిగి ముగ్గురు పిల్లలు ఉన్నారు. బాలిక ప్రస్తుతం ఎనిమిదో తరగతి చదువుతోంది. వీరిద్దరి మధ్య ప్రేమ వ్యవహారం ఉన్నట్లు బంధువులు చెబుతున్నారు. ఈ కారణంగానే ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు.

### 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ వైపు

## తెలంగాణ అడుగులు

మొదటిపేజీ తరువాయి
హైదరాబాద్: మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ వైపు తెలంగాణ రాష్ట్రం వేగంగా అడుగులు వేస్తోందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ లో మోతిలాల్ ఓస్వాల్ ఎగ్జిక్యూటివ్ సెంటర్‌ను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. యువ రాష్ట్రం ప్రపంచంతో పోటీపడుతోందని, రాష్ట్ర అభివృద్ధి కోసం ఐఎస్‌బీ విద్యార్థులు సహకరించాలని కోరారు. ప్రభుత్వం విద్యారంగంపై ఎవరూ ఊహించనిరీతిలో పెట్టుబడులు పెడుతుందని తెలిపారు. విద్యపై పెట్టుబడి రాష్ట్ర ప్రగతికి ఉపయోగపడుతుందని ప్రజా ప్రభుత్వం సంపూర్ణంగా విశ్వసిస్తుందని చెప్పారు.

రాష్ట్ర విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యను పూర్తి ఉచితంగా అందించేందుకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రారంభిస్తున్నామని తెలిపారు. 25 ఎకరాల విస్తీర్ణంలో రూ.200 కోట్ల పెట్టుబడితో ఒక్కో పాఠశాల నిర్మిస్తున్నామని, రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి 104 పాఠశాలల నిర్మాణం ప్రారంభించినట్లు వివరించారు. విద్యార్థులు కళాశాల విద్య పూర్తి చేసుకొని బయటకు వెళ్లగానే ఉద్యోగం పొందేలా స్కిల్ యూనివర్సిటీలో

# లంబాడీలను ఎస్టీలుగా తొలగించాల్సిందే...!

- అమాయక ఆదివాసీల రిజర్వేషన్లు పై పూర్తిస్థాయి మోసం
- గతంలో ఓట్ల కోసం కలిపిన కాంగ్రెస్
- నేడైనా నిజమైన ఆదివాసీలకు న్యాయం జరిగేనా....!
- చదువుల కోసం నియంత్రణ నేడు ఏకు మేకై కూర్చున్న లంబాడీలు
- ప్రస్తుతం తెలంగాణలో లంబాడీలు కూడా ఎస్టీలుగా చలామణి అవుతున్న వైనం

**దమ్మపేట సెప్టెంబర్ 5, 95 న్యూస్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండల కేంద్రంలో ఉపాధిగా వచ్చి నేడు ఆదివాసీల ఎస్టీ సర్టిఫికెట్లు లబ్ధి పొందుతున్న సందర్భం పై కొత్తగూడెం జిల్లాలోని దమ్మపేట కేంద్రం లో నిజమైన ఆదివాసీలు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు,ఈ ప్రస్థానంపై ఆదివాసీ నాయకులంతా కీలకమైన ప్రసంసలపై చర్చలు జరిపారు ప్రధానంగా ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఓట్ల లబ్ధి కోసం రాజస్థాన్ మరియు ఇతర రాష్ట్రాల నుంచి తెలంగాణ రాష్ట్రానికి వచ్చిన వలస లంబాడీలను జీవనోపాధి కోసం తెలంగాణ



రాష్ట్రంలోకి ఉప్పు ఉల్లిగడ్డ, అలాంటి నిత్యవసర వస్తువులు అమ్ముకుంటూ వలస వచ్చి నేడు నిజమైన ఆదివాసీలకు అన్యాయం చేస్తున్నారన్న ప్రత్యేక కీలక అంశాలపై చర్చలు కొనసాగించారు, గత ప్రభుత్వం లంబాడీలను ఓటు బ్యాంకు కలుపు కోవడం కోసమే ఎస్టీలుగా గుర్తించి అమాయక ఆదివాసీల రిజర్వేషన్లలో కలిపి, ఆనాటి అవసరం తీర్చుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం నేడు నిజమైన ఆదివాసీలకు తీరని అన్యాయం జరుగుతుందన్న అంశంపై పలువురు కీలక ఆదివాసీ నాయకులు సందిగ్ధవన్లో ఉండిపోయారు,1974-1975 సంవత్సర కాలంలో 96,174 మంది మాత్రమే లంబాడీలు వలస వచ్చి చెప్పుకుంటున్నప్పటికీ నేడు పూర్తిస్థాయిలో లంబాడీల జనాభా సుమారు 60 లక్షలు వరకు ఉదృతమై అన్ని రంగాల్లో చలామణి అవటం ఆశ్చర్యంగా ఉందన్నారు, అదేవిధంగా మేము వలసవాకులం కాదు కేటీపీఎస్, జె పి ఏ పోస్టులకు అందరూ ఒకే రకమైన ఆధారాలతో ఏజెన్సీ సర్టిఫికెట్లు పొందిన వాళ్లు ఒకరు కూడా సరైన ఆధారాలతో ఏజెన్సీ సర్టిఫికెట్ పొందిన లంబాడీలు లేరని,తస్తమంగా 1950 కి పూర్వమే తాత ముత్తాతలు ఇక్కడి లంబాడి వారే అని చెప్పుకొస్తు దొంగ సర్టిఫికెట్లు పొందుతూ అడ్డదారిలో ఆదివాసీల ఉద్యోగాలు పూర్తిస్థాయిలో పొందుతున్నారని మండీపాటుకు గురయ్యారు, అదెకోవాలో అన్ని రంగాలలో అన్నింటా లంబాడీలు ముందంజ వేస్తూ నిజమైన ఆదివాసీలు భవిష్యత్తును అనగతొక్కుతూ గిరిజనేతర్లు అనబడే ఎస్సీ, బీసీ, ఓసి కులాలకు కూడా అంటు రోగంలో వ్యాప్తినిస్తూ ఇతర కులాల విభజనలో కూడా అవకతవకలు ఏర్పడే సందర్భాలు వెలువెత్తుతా ఉన్నాయని స్పష్టం చేశారు, ఇకనైనా గిరిజనేతారులు అనబడే లంబాడీలను నిజస్వరూపం తెలుసుకుని భవిష్యత్తు పరిణామాన్ని దృష్టిలో పెట్టుకొని సుప్రీం కోర్టు లో 2025 సెప్టెంబర్ 9 న జరగబోయే వాదోపనాధలను లంబాడీలను వ్యతిరేకంగా షెడ్యూల్ ట్రైబల్ జాబితా నుండి లంబాడీలను తొలగించాలని ఆదివాసీ సంఘాల తరపున డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలోకన్నెబోయిన నరసయ్య, సోయామ్ రమూర్తి , వసం వెంకటేశ్వరరావు, తాళ్ళ దుర్గారావు, నారాయణ , బండారు సూర్యనారాయణ, శోభన్ బాబు, మంగరావు,భేతి నాగులు, ఊకె రవి, సున్నం రాములు , తదితరులు పాల్గొన్నారు

# బుచ్చిమండల ఉపాధ్యక్షుడిగా వల్లూరు రాఘవరెడ్డి

**95 న్యూస్ ప్రతినిధి మురళి నెల్లూరు జిల్లా,,**

బుచ్చిరెడ్డిపాలెం మండలం ఉపాధ్యక్షులుగా వల్లూరు రాఘవ రెడ్డి నియామీతలైన సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోవూరు నియోజకవర్గ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి నాకు మండల ఉపాధ్యక్షులుగా ఈ పదవిని నాకు ఇచ్చినందుకు చాలా సంతోషంగా ఉందని తెలిపారు నాపై వారు ఇచ్చిన ఈ నమ్మకాన్ని మన్ను చేయనని ప్రజల పట్ల ఎటువంటి చెడు కార్యకలాపాలకు తలపెట్టనని ఎప్పుడు ప్రజల్లోనే ఉండి వాళ్ళు బాగోలు చూసుకుంటానని ఈ సభ సందర్భంగా తెలుపుకుంటున్నాను అని ఆయన తెలిపారు, నాగమాంబాపురం గ్రామానికి చెందిన కత్తి



మహేష్,షేక్ మున్నీర్, వారి శ్రేయోభిలాషులు రాఘవరెడ్డి వారి ఇంటి వద్ద చేరుకొని వల్లూరు రాఘవ రెడ్డి గారికి సన్మానం చేశారు కేక్ కట్ చేసి ఆయనకి అభినందనలు తెలిపారు బుచ్చిరెడ్డిపాలెం



గ్రామీణ ప్రజలకు అన్నదానం ఏర్పాటు చేశారు షేక్ మున్నీర్, వారి శ్రేయోభిలాషులు వీ మహేంద్ర, కార్తీక్ రెడ్డి, కే చంద్ర, తదితరులు గ్రామస్తులు ఆయనకు పూలమాలతో సన్మానం చేసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు

# యూరియా తో రైతులు ఇక్కట్లు

- దమ్మపేటలో ఒకటే కట్ట
- ఒక కట్ట చాలదు అంటున్న రైతులు
- ప్రభుత్వం చొరవతో యూరియా మరింత దిగుమతి చేయాలి
- రైతుల్ని ఇబ్బంది పెడితే సహించేది లేదు సొసైటీ వైస్ ప్రెసిడెంట్ ఎర్రప్ప
- అధికార ప్రభుత్వం స్పందించాలి... ఎమ్మెల్యే చొరవ తీసుకోవాలి....

**దమ్మపేట సెప్టెంబర్ 5 95 న్యూస్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం లో రైతులు చాలీచాలని యూరియాతో అనేక ఇక్కట్లు పడుతున్న సందర్భాలు మండలంలో అనేకంగానే ఉన్నాయి,

రైతులు ఇబ్బంది పట్ల చలించిపోయిన సొసైటీ వైస్



ప్రెసిడెంట్ (తెలుగుదేశం పార్టీ) కట్టం ఎర్రప్ప రైతుల దేశానికి వెన్నుముక్కని, రైతులు కంటతడి పెట్టటానికి అధికార ప్రభుత్వం కారణమవుటం సమన్యాసం కాదని మండిపాటుకు గురయ్యారు,

అదేవిధంగా సొసైటీ వైస్ చైర్మన్ (తెలుగుదేశం పార్టీ) కట్టం ఎర్రప్ప మాట్లాడుతూ దమ్మపేట మండల కేంద్ర పరిసర ప్రాంతాల్లో యూరియా పట్ల రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, సొసైటీకి కొద్ది మొత్తంలో యూరియాని సరఫరా చేసి రైతులకు సరిచూచమనటం హేయమైన చర్యని, దమ్మపేట ఏజెన్సీ ప్రాంతాల్లో ఎక్కువగా రైతులు ఉన్న నేతృత్వంలో ప్రభుత్వం తక్కువ మొత్తంలో యూరియా బస్తాలు దమ్మపేట కేంద్రానికి దిగుమతి చేయటం సరైన నిర్ణయం కాదని, ప్రభుత్వం రైతులకు ఎప్పుడు ప్రోత్సాహం అందించాలని, ఒకటే యూరియా కట్ట ఇచ్చి సరిచేయాలని సంబంధిత యాజమాన్యానికి సరిదిద్దాల అనటం ఖండిస్తున్నానని సొసైటీ వైస్ చైర్మన్ (తెలుగుదేశం పార్టీ) కట్టం ఎర్రప్ప తెలిపారు,

సంబంధిత శాఖలో అధికారులు సైతం రైతులు ఆగ్రహానికి అధికార యంత్రాంగం పదోన్నతులు నమ్మకాలు కోల్పోతున్నాయని, తప్పుడు ప్రవచనాలు వినపడుతున్న తరుణాల్లో నిందలు పడే అవకాశాలు ఉన్నాయని కొనియాడారు,

అదేవిధంగా అధికార ప్రజా ప్రతినిధులు స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ చొరవ తీసుకొని రాష్ట్ర ప్రభుత్వం నుంచి తన సొంత దమ్మపేట సొంత మండలానికి అయినా ఆ సమతుల్యతంగా యూరియాని దిగుబడి చేసి రైతులకు సమస్యల పట్ల విముక్తి కలిగించాలని కోరారు

## హనుమాన్ యువసేన ఆధ్వర్యంలో వినాయక అన్నప్రసాదం

### పాల్గొన్న పరిగి డీఎస్పీ శ్రీనివాస్, ఎస్ఐ మోహన్‌కృష్ణ

**పరిగి/95 న్యూస్:సెప్టెంబర్ 5**





రూప్ ఖాన్ పేట్ గ్రామంలో వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా హనుమాన్ యువసేన ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నప్రసాదం కార్యక్రమం భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పరిగి డీఎస్పీ శ్రీనివాస్,ఎస్ఐ మోహన్‌కృష్ణ రావడం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న అధికారులకు రూపపేట్ గ్రామ యువత,హనుమాన్ యువసేన సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. అధికారుల సమక్షంలో యువత సమన్వయంతో భక్తులకు, గ్రామస్తులకు అన్నప్రసాదం జరిపినారు. డీఎస్పీ శ్రీనివాస్,ఎస్ఐ మోహన్‌కృష్ణ యువత సేవా భావాన్ని అభినందిస్తూ, ఇలాంటి కార్యక్రమాలు సామాజిక ఐక్యతకు దారితీస్తాయని అన్నారు. కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేసిన హనుమాన్ యువసేన, రూపపేట్ గ్రామ యువత ప్రత్యేకంగా ప్రశంసలు అందుకున్నారు.

# కేంద్ర ప్రభుత్వం నిత్యవసర వస్తువులపై జీఎస్టి నీ తగ్గించడం హర్షనీయం





భాజపా పరిగి పట్టణ అధ్యక్షులు బాలకృష్ణారెడ్డి కేంద్ర ప్రభుత్వం నిత్యవసర వస్తువులపై జీఎస్టీ భారీగా తగ్గించడంతో సామాన్యులకు ఊరట కలిగించే విషయంపై పరిగి పట్టణ బిజెపి అధ్యక్షులు బాలకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో బిజెపి నాయకులు అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలభిషేకం చేశారు.

ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు బాలకృష్ణారెడ్డి ,రాము యాదవ్ మాట్లాడుతూ...కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం జిఎస్టి తగ్గించడంతో పలు రకాల వస్తువుల ధరలు తగ్గుతాయని, పేద, మధ్యతరగతి ప్రజలకు ఆర్థిక భారం తగ్గుతుందని వారు పేర్కొన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం దీపావళి, దసరా కానుకగా ప్రజలకు ఆర్థిక భారం తగ్గించేందుకు కృషి చేయడం జరిగిందని తెలిపారు. చిరు వ్యాపారులకు రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు.

వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు బిజెపి ప్రభుత్వానికి మద్దతుగా ఉండాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఓటు చోరీ అని దేశాన్ని మొత్తాన్ని చోరీ చేసినటువంటి పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేయకుండా కేంద్ర ప్రభుత్వం పైన అనేక నిందలు మోపడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు నీరటి అనసూయ శ్యామ్, బిజెపి నాయకులు కేశవులు,వార్ల ఆంజనేయులు, ఎస్పి శ్రీనివాస్,కుల్కచర్ల మండల అధ్యక్షులు జి.వెంకటేష్, నర్సింలు, అనిల్ ,అజయ్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే టి.ఆర్.ఆర్

**పరిగి / 95 న్యూస్**



వికారాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఆడిటోరియంలో శుక్రవారం నిర్వహించిన జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను అందజేశారు. ఈ ప్రధానోత్సవ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ తో కలిసి పరిగి ఎమ్మెల్యే డి.సి.సి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి,చేవెళ్ల ఎమ్మెల్యే కాలే.యాదయ్య ,అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రవాస్ యోజన కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్.వెన్న ఈశ్వరప్ప

**95 న్యూస్ /తాండూర్**



వికారాబాద్ జిల్లా తాండూరు మండలంలో ప్రవాస్ యోజనలో భాగంగా రాష్ట్ర ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి వెన్న ఈశ్వరప్ప ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పటేల్ విజయ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు సాయి రెడ్డి, పటేల్ ,జిల్లా కార్యవర్గ సభ్యులు శేఖర్, ఆంజనేయులు, జిల్లా ఓబీసీ అధ్యక్షులు శ్రీహరి, మండల జడ్పిటిసి కన్వీనర్ వడ్ల విజయ్ కుమార్ ,మండల సీనియర్ నాయకులు చిరంజీవి, మండల ప్రధాన కార్యదర్శులు మల్లికార్జున్, రవికుమార్, మల్లేష్, ఉపాధ్యక్షులు గాండ్ల సిద్ధప్ప, వివిధ గ్రామాల భూత అధ్యక్షులు ముఖ్య కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## పరిగిలో వాహనాలు తనిఖీ చేసిన పోలీసులు

**95 న్యూస్/పరిగి:సెప్టెంబర్ 5**



జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం వికారాబాద్ జిల్లా పరిగి పట్టణంలోని కోర్టు చౌరస్తాలో ఎస్ఐ నాగేందర్ ఆధ్వర్యంలో పోలీసులు వాహనాలను తనిఖీ చేసి నెంబర్ ప్లేట్ లేని వాహనదారులకు కౌన్సిలింగ్ ఇచ్చి నూతన నెంబర్ ఏర్పాటు చేసుకోవాలని తెలిపినారు. అనంతరం నంబర్ ప్లేట్ లేని వాహనాలకు జరిమానా విధించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై నాగేందర్ మాట్లాడుతూ.. నెంబర్ ప్లేట్ లేని వాహనాలను నడపకూడదని పేర్కొన్నారు. రోడ్డు భద్రత నియమ నిబంధనలు పాటించాలని, వాహనానికి సంబంధించిన అనుమతి పత్రాలు తప్పనిసరిగా వాహనంలో ఉంచుకోవాలన్నారు. అతివేగం ప్రమాదకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ అంజనేయులు, ప్రవీణ్ కుమార్, కానిస్టేబుల్ నర్సింలు, రఘు తదితరులు పాల్గొన్నారు.

## మైనింగ్ దందాతో ఊటుపల్లి -%పోతిరెడ్డిపల్లి రహదారి దెబ్బ తిన్నదంటూ తాండవాసుల ఆవేదన

**దోమ/ 95 న్యూస్:సెప్టెంబర్ 5**





వికారాబాద్ జిల్లా దోమ మండలం ఊటుపల్లి తాండా నుండి పోతిరెడ్డిపల్లి తాండాకు వెళ్లే బీటీ రహదారి మైనింగ్ వ్యాపారుల విచ్చలవిడిగా జరుగుతున్న దందా కారణంగా తీవ్రంగా దెబ్బతింటోంది. అధికారంలో ఉన్న ప్రభుత్వం ఒక్కసారి వేసిన ఈ రహదారి ఇప్పుడు పూర్తిగా బ్రష్టుపడుతూ, వృద్ధులు %-% వికలాంగులు పింఛన్ కోసం వెళ్ళే ఏకైక రూటు తీవ్రమైన సమస్యగా మారింది అని తెలిపారు.పోతిరెడ్డిపల్లి, ఊటుపల్లి తాండాల ప్రజలు గిరిజన సంఘాల ఆధ్వర్యంలో తమ ఆవేదనను వ్యక్తం చేశారు. వర్షాకాలంలో మైనింగ్ కొంతవరకు ఆగిపోతే, రహదారి సమస్య తగ్గే అవకాశం ఉంటుందని వారు తెలిపారు. అయితే రాత్రివేళల్లో కూడా టిప్పర్లు నడుస్తున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో గోర్ బంజారా హక్కుల సాధన సమితి సభ్యులు రహదారిని పరిశీలించి మాట్లాడుతూ...

సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలి లేని పక్షంలో ఈ సమస్యను పై అధికారుల దృష్టికి తీసుకువెళ్తాం దీని వెనుక రాజకీయ అండ ఉందన్న ఆరోపణలు ఉన్నాయి. రుజువైతే రాబోయే స్థానిక ఎన్నికల్లో తాండా పొలిమేర కూడా తాకనివ్వము అని తండావాసులు హెచ్చరించారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు

### మాజీ సర్పంచ్ చాపల లక్ష్మయ్య

**దోమ/95 న్యూస్:**



పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు అందుతాయని రాకొండ మాజీ సర్పంచ్ చాపల లక్ష్మయ్య, అన్నారు.రాకొండ గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ముగ్గులు వేసి ప్రొసీడింగ్ పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు కేటాయించడం జరుగుతుందని తెలిపారు.రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రవికుమార్, ఇందిరమ్మ గ్రామ కమిటీ అధ్యక్షులు మజ్జిగ వెంకటయ్య, చాపల శ్రీనివాస్, కొత్త చంద్రయ్య, బండి వెంకటయ్య, ఖాజామియా , మజ్జిగ రాములు,కావాలి రామచంద్రయ్య, , కావలి లక్ష్మయ్య, చాపల నవీన్,మజ్జిగ మహేష్, కొత్త అంజయ్య, వడ్ల రవీందర్, మజ్జిగ బంధ్యయ్య ,విజయ్ సింగ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# క్యాతన్ పల్లి గ్రామంలో మహమ్మద్ ప్రవక్త (స.లాం) జన్మదిన సందర్భంగా స్వచ్ఛంద రక్తదాన శిబిరం

**నారాయణపేట జిల్లా సెప్టెంబర్ 05,(95 న్యూస్):**
నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం క్యాతన్ పల్లి గ్రామంలో ముస్లిం మైనారిటీ జామియా మసీద్ కమిటీ ఆధ్వర్యంలో మహమ్మద్ ప్రవక్త జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి గ్రామస్తులు పి. శివ కుమార్, బి. రాములు, బి. నారాయణ, టి. హన్మంత్, వివిధ పార్టీల నాయకులు పాల్గొని రక్తదాతలను అభినందించారు. అలాగే విజ్ఞాన దర్శనీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అలీ హాజరై తలసేమియా పిల్లల కోసం ముస్లిం సోదరులు మమ్మద్ ప్రవక్త సల్లల్లా సలాం జన్మదిన సందర్భంగా ఆదర్శవంతమైనటువంటి రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేయడం, ఈ సందర్భంలో యువత ఒక దగ్గరికి చేరి కులమతాలకతీతంగా ఈ కార్యక్రమం చేపట్టడం మహమ్మద్ ప్రవక్తకు నిజమైన నివాళి అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు ప్రతి ఏటా కూడా చేయాలని ఆదర్శవంతమైనటువంటి వ్యక్తులుగా నిలవాలని రక్తదానం అనేది మానవ ప్రాణాలతో పాటు మానవతా



విలువలను కూడా కాపాడుతుంది మతసామరస్యం కోసం రక్తదానం నేటి యువత నినాదంగా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం చాలా అభినందనీయమని అన్నారు. బి. లాలప్ప, ఈ. రాజు తదితరులు రక్తదనం చేశారు.
జామియా మసీద్ కమిటీ నాయకులు షేక్ హసన్, మోయిన్, ఖాజా మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త చూపిన మానవ బాటలో నడుస్తూ పొరుగు వారి బాధను తీర్చడమే గొప్ప దానమని తమ వంతు రక్తదానం చేసి మహమ్మద్ ప్రవక్త కృపకు పాత్రులు అవుతామని అన్ని దానాలలో రక్తదానం కూడా చేయడం వల్ల ఒకరి ప్రాణాలను కాపాడిన వాళ్ళం



అవుతాం కాబట్టి ఈరోజు మా గ్రామంలో మేము పెట్టినటువంటి రక్తదాన శిబిరంలో 63 మంది కులమతాలకతీతంగా గ్రామంలో ప్రజలు వివిధ గ్రామాల నుండి వ్యక్తులుగా కూడా హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారని వారిఅందరికి కూడా కృతజ్ఞతలు తెలియజేశారు ఇకముందు కూడా ఇలాంటి అనేకమైనటువంటి సేవా కార్యక్రమాలు మా జామియా మసీదు కమిటీ ద్వారా ఉంటాయన్నారు.
ఈ కార్యక్రమంలో తల సేమియా బ్లడ్ బ్యాంక్ బృందం క్యాతంపల్లి గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు జామియా మసీదు కమిటీ సభ్యులు రక్త దాతలు తదితరులు పాల్గొన్నారు.

# " 24 గంటల ప్రవాస్ యోజన" కార్యక్రమానికి ముఖ్య అతి ధులుగా హాజరైన డా. వెన్న ఈశ్వరప్ప

**95 న్యూస్/ తాండూర్: సెప్టెంబర్ 5**
ప్రవాస్ యోజన కార్యక్రమం కోసం తాండూర్ మండలానికి ముఖ్య అతిథిగా వచ్చిన డా. వెన్న ఈశ్వరప్ప ఓబిసి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ని తాండూర్ బిజెపి నాయకులు ఘనంగా ఆహ్వానించడం జరిగింది. అనంతరం గౌతాపూర్ బిజెపి పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో పార్టీ బలోపేతం, కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, రానున్న స్థానిక ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరవేయాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసిన డా. వెన్న ఈశ్వరప్ప. అనంతరం సిరిగిరిపేట్ తాండూర్ మండల ఉపాధ్యక్షుడు గాండ్ల సిద్ధప్ప ఇంట్లో సహపంక్తి భోజనం చేయడం జరిగింది. ప్రవాస్ యోజన కార్యక్రమంలో భాగంగా సిరిగిరిపేటలో వివిధ కుల సంఘాలను కలవడం జరిగింది. అనంతరం చెంగోలు గ్రామంలో యువకులతో చాయ్ పై చర్చ కార్యక్రమం నిర్వహించి, పార్టీ కార్యక్రమాలను, కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించడం జరిగింది.



అనంతరం వివేకానంద స్వామి బిఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి వారిని స్మరించుకోవడం జరిగింది. నేటి యువతరం వారిని ఆదర్శంగా తీసుకోవాలని తెలియజేశారు. జింగుర్తి బూత్ అధ్యక్షులు రమేష్, సంకేపల్లి బూత్ అధ్యక్షుడు కృష్ణ వారి సేవలను గుర్తించి వారిని శాలువతో సన్మానించి, అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పటేల్ విజయ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు సాయి రెడ్డి, పటేల్, జిల్లా కార్యవర్గ



సభ్యులు శేఖర్ ,ఆంజనేయులు, జిల్లా ఓబీసీ అధ్యక్షులు శ్రీహరి , మాదిగ దండోరా జిల్లా ఉపాధ్యక్షులు నర్సింహులు మండల జడ్పిటిసి కన్వీనర్ వడ్ల విజయ్ కుమార్ మండల సీనియర్ నాయకులు చిరంజీవి మండల ప్రధాన కార్యదర్శులు మల్లికార్జున్ రవికుమార్ మల్లేష్ ఉపాధ్యక్షులు గాండ్ల సిద్ధప్ప , మహిళ నాయకులు, ఎస్సీ కుల నాయకులు,వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు,ముఖ్య కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## అమ్మ అసోసియేషన్, ముద్దాపురం చెన్నయ్య గౌడ్ వారి





**సికింద్రాబాద్ రిపోర్టర్ రాజు**
మల్కాజ్గిరి గాంధీ పార్క్ లో
ఆధ్వర్యంలో వినాయక నవరాత్రులు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా అసోసియేషన్ నంబర్స్ మాట్లాడుతూ మేము గత చాలా సంవత్సరాల నుండి విగ్నేశ్వరుని నవరాత్రులు మరియు అన్నదానము సంస్కృత కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు మా యొక్క టీమ్ మెంబర్స్ ఎం శ్రీనివాస్ గౌడ్, టి మహేష్, జి వీరేష్ గౌడ్, ఎం హర్ష గౌడ్, ఎం సుజన్ గౌడ్, తడక రామ్, శ్రీధర్,మరికొందరు ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

## "నేతాజీ సుభాష్ చంద్రబోస్ మెమోరియల్ సొసైటీ అండ్ యూత్"



**సికింద్రాబాద్ రిపోర్టర్ రాజుపద్మారావు నగర్**
నర్సింగ్ రావుస్, బ్రదర్స్ కృష్ణ, ఆధ్వర్యంలో వినాయక మండపం ఘనంగా నిర్వహించారు
వినాయక చవితి సందర్భంగా గణనాథునికి అత్యంత భక్తి భవంతో బస్తీ వాసులు పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ లీడర్ కృష్ణ మాట్లాడుతూ మా ఈ కాలనీలో చాలా సంవత్సరాల నుండి గణనాథుని నవరాత్రులు ఉత్సవాలు మరియు అన్నదానము నిర్వహిస్తున్నామని అన్నారు
ఈ సందర్భంగా మా వినాయక మండపంలో లడ్డు వేలం పాట నిర్వహిస్తామని వారు తెలిపారు ఈసారి మా బస్తీ వాసి
వి. మురళి %ఽ% అనురాధ, వారి కుమారుడు సాయి నాగార్జున %ఽ% అతని యొక్క మిత్రుడు అవినాష్ ఈ లడ్డుని 88,200 రూపాయలు కైవసం చేసుకున్నాడు అతని సోదరి ఉషస్విని, హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు మా టీమ్ మెంబర్స్ వి నవీన్, వి గౌతమ్, వి స్వప్న, వి తేజస్విని ,వి మమత, సరిత, అఖిల్, శోభ, ఇంద్ర, ఈ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు బస్తీ వాసులు పాల్గొన్నారు.

## అనిరుద్ "టీం ఎస్. ఏ. వై. మెంబర్స్" ఆధ్వర్యంలో వినాయక మండపం ఘనంగా నిర్వహించారు



**సికింద్రాబాద్ రిపోర్టర్ రాజు**
సికింద్రాబాద్ నామాలగుండు ఉప్పర్ బస్తి లో
" సృజన యూత్ అసోసియేషన్ "
అనిరుద్ "టీం ఎస్. ఏ. వై. మెంబర్స్" ఆధ్వర్యంలో వినాయక మండపం ఘనంగా నిర్వహించారు
వినాయక చవితి సందర్భంగా గణనాథునికి అత్యంత భక్తి భవంతో బస్తీ వాసులు పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీమ్ మెంబర్స్ మాట్లాడుతూ మా ఈ కాలనీలో 40 సంవత్సరాల నుంచి గణేష్ మండపాన్ని నిర్వహిస్తున్నాము గణనాథుని నవరాత్రులు ఉత్సవాలు మరియు అన్నదానము నిర్వహిస్తున్నామని అన్నారు
ఈ సందర్భంగా మా వినాయక మండపంలో లడ్డు వేలం పాట నిర్వహిస్తామని వారు తెలిపారు మా టీమ్ మెంబర్స్ మరియు కార్యక్రమానికి పలువురు ప్రముఖులు బస్తీ వాసులు పాల్గొన్నారు.

**సికింద్రాబాద్ రిపోర్టు రాజు**
పార్సిగుట్ట లో రామ్ వి టి అండ్ స్నాక్స్ నూతనంగా ప్రారంభించబడింది ఈ కార్యక్రమానికి, బి ఆర్ ఎస్ సీనియర్ లీడర్స్ ఎం. అశోక్ ముదిరాజ్, శ్రీనివాస్, నర్సింగ్ రావు, జాన్ వాల్యూమ్, పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.



## ఉపాధ్యాయుడు వెంకటయ్య స్మారక స్తూప ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

### అంబేద్కర్ సంఘాల వ్యవస్థాపక అధ్యక్షులు జేబీ రాజు





**పరిగి/95 న్యూస్:సెప్టెంబర్ 5**
హైదరాబాదులో జేబి రాజు నివాసంలో మహాత్మ జ్యోతిబా పూలే ,రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పైన 14 గంటలు నిర్విరామంగా ప్రసంగించి వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ ,జీనియస్ బుక్ ఆఫ్ రికార్డ్ సృష్టించిన పెద్దలు అంబేద్కర్ సంఘాల వ్యవస్థాపక అధ్యక్షులు జేబి రాజ్ ని, గ్రేటర్ హైదరాబాద్ మాల సంఘాల జేఏసీ చైర్మన్ బేర బాలకిషన్, రజిని సాయి చందు, కడుమూరు ఆనందం,భీమ్ భారత్, దేశమొల్ల ఆంజనేయులు కి రేపు ఆదివారం ఉపాధ్యాయుడు టి. వెంకటయ్య స్మారక స్థూప ఆవిష్కరణ కార్యక్రమం వారి స్వగ్రామం గాదిర్యాలలో ఉదయం 11 గంటలకు స్మారక స్తూప ఆవిష్కరణ కార్యక్రమానికి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోరాటాల రామన్న ,అంబేద్కర్ విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి మంచనపల్లి శ్రీనివాస్, సైదుపల్లి రాములు, లక్నపూర్ నర్సింహులు తదితరుల ఆహ్వాన మేరకు పిలవడం జరిగింది.

## ఉత్తమ ఉపాధ్యాయులను ఎన్ టి ఆర్ భవన్ లో సన్మానించిన - టిడిపి నేత రాములు యాదవ్




**నారాయణపేట జిల్లా సెప్టెంబర్ 05,(95 న్యూస్):**
దామరగిద్ద మండలం కాందేన్ పల్లి మాజీ ఉప సర్పంచ్ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు రాములు యాదవ్ హైదరాబాద్ లోని ఎన్టీఆర్ భవన్ లో శుక్రవారం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదిన పురస్కరించుకొని ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. తెలుగుదేశం పార్టీ తరఫున ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానించారు. తెలుగు నాడు రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు వెంకటరావు గౌడ్, తెలుగుదేశం పార్టీ జాతీయ క్రమశిక్షణ కమిటీ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి రాజు నాయక్ ల తో కలిసి రాముల యాదవ్ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# వినాయక నవరాత్రులు ఘనంగా నిర్వహించారు

**సికింద్రాబాద్ రిపోర్టర్ రాజు**



మల్కాజ్గిరి న్యూ మిర్జాలగూడ లో విజయ వినాయక టెంపుల్ బాల గణేష్ ఫ్రెండ్స్ అసోసియేషన్, మరియు ఆలయ ఫౌండర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రులు



ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా అసోసియేషన్ నంబర్స్ మాట్లాడుతూ మేము గత 13 సంవత్సరాల నుండి ఆలయ సమీపంలో విగ్నేశ్వరుని నవరాత్రులు మరియు అన్నదానము సంస్కృత కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు మా యొక్క టీమ్ మెంబర్స్ అక్షయ్, కృష్ణ, మనోజ్, రోహిత్, కౌశిక్, మరికొందరు ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

# మంచిర్యాల ఆధ్యాత్మిక కేంద్రం గా విలసిల్లాలి....

**-డీ సీ పీ భాస్కర్..**

**-కన్నుల పండువ గా అంజనీ పుత్ర గణ నాథుని నవరాత్రుల వేడుకలు....**





మంచిర్యాల జిల్లా వినాయక చవితి వేడుకల సందర్భంగా ఆధ్యాత్మిక కేంద్రం గా, శాంతి యుతంగానిమజ్జన వేడుకలు నిర్వహించుకోవాలని డీసీపీ భాస్కర్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రం లోని వంద ఫీట్ల రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని వినాకయ కుని మండపం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం డీసీపీ నీ అంజనీ పుత్ర ఎస్టేట్స్ చైర్మెన్ గుర్రాల శ్రీధర్, ఎండీ పిల్లి రవి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచిర్యాల జిల్లా ఆధ్యాత్మిక కేంద్రం గా విలసిల్లి శాంతి, ఐక్యత తో పండుగ లో నిర్వహించుకోవాలన్నారు. తెలంగాణ పండుగలు మన సంస్కృతికి అద్దం పడతాయని వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదన్నారు. భిన్నత్వంలో ఏకత్వం గా ప్రతి పండుగ ను వేడుక గా నిర్వహించుకుని మధుర జ్ఞాపకాలుగా మలచుకోవాలన్నారు. అనంతరం అంజనీ పుత్ర సంస్థ చైర్మెన్ గుర్రాల శ్రీధర్, మేనేజింగ్ డైరెక్టర్ పిల్లి రవి మాట్లాడుతూ వంద ఫీట్ల రోడ్డు వద్ద వినాయకుని ఏర్పాటు చేసిన నాటి నుంచి ప్రజల నుంచి అపూర్వ స్పందన లభిస్తోందని, వారి సహకారం, ఆశీర్వాద బలం తో సేవాకార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషిస్తు వినూత్న కార్యక్రమాలు చేపడుతూ విజయవంతంగా దూసుకు వెళ్తున్నామన్నారు. అనంతరం ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులను శాలువాతో సత్కరించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ లు సూరినేని కిషన్, కాసర్ల సదానందం, డైరెక్టర్ లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ..ఎల్లారెడ్డి నియోజకవర్గానికి సీఎం మంత్రులు విహార యాత్రకు వచ్చినట్టు వచ్చారు

**మాజీ ఎమ్మెల్యే జాజుల సురేందర్**




నిన్న కామారెడ్డి జిల్లా ,ఎలారెడ్డి నియోజకవర్గం లో సీఎంని పర్యటించారని...సీఎం పర్యటనతో తమకు ఉపశమనం దొరుకుతుందని ప్రజలు రైతులు ఆశించారు ...సీఎం పర్యటనకు ముందే నాతో సహా బీ ఆర్ ఎస్ నేతలను హౌజ్ అరెస్టు చేశారని తెలిపారు...ఇదేనా ప్రజా పాలనా ?...వరదలు వచ్చి తొమ్మిది రోజులు గడిచిందని...ఎల్లారెడ్డి నియోజవర్గం లో కొండాపూర్ లో రెండు చెరువులు తెగిపోయి అనేక తండాలు జల దిగ్భంధం లో చిక్కుకున్నాయి ..పోచారం డ్యామ్ బ్యాక్ వాటర్స్ తగ్గిపోయి నష్టం తగ్గింది కానీ ప్రభుత్వం చేసిందేమి లేదని...ఎల్లారెడ్డి నియోజకవర్గానికి సీఎం మంత్రులు విహార యాత్రకు వచ్చినట్టు వచ్చారని ఆరోపించారు..ఎల్లారెడ్డి నియోజక వర్గం రైతులంటే అంత చులకనా ?...ఓ పది లక్షల నష్టం జరిగిన చిన్న బ్రిడ్జి ని చూడటానికి సీఎం వచ్చారని చెప్పారు...పంట నష్టం జరిగిన ప్రాంతాల్లో సీఎం తిరగలేదని..దాదాపు 20 వేల ఎకరాల్లో పంట నష్టం జరిగినా సీఎం సరిగా స్పందించలేదని నిప్పులు చేరిగారు...కేంద్ర నిధుల పైనే సీఎం ఆధారపడ్డారని...ఇక్కడ వరదలు వచ్చి ప్రజలు అల్లాడుతుంటే సీఎం బీహార్ యాత్రలో మునిగి తేలారు ..కేసీఆర్ హయాంలో గంటల్లో అధికారులు స్పందించే వారు ..కేసీఆర్ భాదితులకు ఉపశమనం కలిగించేవారని గుర్తు చేశారు...సీఎం ఫోటోలు దిగేందుకే వచ్చినట్టుంది ..సమీక్షలు కాదు సత్వర చర్యలు కావాలని తెలిపారు...దాదాపు 18 వేల మంది రైతులు ఎల్లారెడ్డి నియోజకవర్గం లో నష్టపోయారని..నష్టపోయిన రైతులకు ఎకరాకు లక్ష రూపాయల పరిహారం ఇవ్వాలి ...రబీ సీజన్ లో రైతులకు ఉచిత ఎరువులు ఇవ్వాలన్నారు...సీఎం పర్యటనలో కాంగ్రెస్ నేతలు జిందాబాద్ లు కొడుతున్నారని..సీఎం పరామర్శకు వచ్చారా ?ఏదైనా ప్రోగ్రాం కు వచ్చారా ?...రైతులంటే రేవంత్ రెడ్డి కి అంత నిర్లక్ష్యమా ?...యూరియా కోసం లైన్లలో నిలబడ్డ రైతులను సీఎం సినిమా టిక్కెట్లకు నిలబడ్డ వారితో సీఎం పోల్చడం సిగ్గు చేటని ఆరోపించారు...సీఎం రైతులను కించపరిచారు ...రైతులకు యూరియా బతుకు దెరువు ..ఇంత తీవ్ర మైన సమస్యపై సీఎం అంత అవమానంగా మాట్లాడుతారా ?...రైతులు రేవంత్ కు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు...అసెంబ్లీ ఎన్నికల్లో రైతులు ఓట్లేస్తేనే రేవంత్ అధికారం లోకి వచ్చారు .ఇపుడు అదే రైతులు ఎపుడు ఎన్నికలు వస్తాయా కాంగ్రెస్ కు గుణపాఠం ఎపుడు చెబుదామా అని ఆలోచిస్తున్నారు ...రైతులను అపహాస్యం చేస్తే ఎవరైనా మూల్యం చెల్లించుకోవాల్సిందే ...వరద బాధితులకు తగిన విధంగా సాయం అందకపోతే రైతులతో కలిసి బీ ఆర్ ఎస్ ఉద్యమిస్తుందని పేర్కొన్నారు...కార్పొరేషన్ మాజీ చైర్మన్ దూదిమెట్ల బాలరాజ్ యాదవ్ ...మాజీ ఎమ్మెల్యే జాజుల సురేందర్ ను ఎందుకు గృహ నిర్బంధం చేశారనిరేవంత్ రెడ్డికి డిసెంబర్ ఫోబియా పట్టుకుందని ఇద్దేవా చేశారుఉస్మానియా యూనివర్సిటీకి డిసెంబర్ 9న వస్తాను అని సీఎం అన్నారుఎస్.ఎల్.బి.సి టన్నెల్ 2027 డిసెంబర్ లో పూర్తి చేస్తాను అని రేవంత్ రెడ్డి అంటున్నారన్నారురైతులకు యూరియా డిసెంబర్ లో ఇస్తాను అని సీఎం అంటారేమో రైతులకు ఏం ఇబ్బంది అని సీఎం మాట్లాడుతున్నారు రైతులు యూరియా కోసం క్యూ లైన్లలో,ఆధార్ కార్డులు, చెప్పులు పెట్టి నిల్చునే పరిస్థితి వచ్చిందని ఆగ్రహం వక్తం చేస్తున్నారు యూరియా కొరత లేదని వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు అంటున్నారు యూరియా అడిగిన రైతులను పోలీసులు కొడుతున్నారని మండిపడ్డారు పోలీసుల పహారాలో యూరియాను సరఫరా చేస్తున్నారని తెలిపారు యూరియాను సినిమా టిక్కెట్లతో రేవంత్ రెడ్డి పోలుస్తున్నారు సినిమా టిక్కెట్లు దొరుకుతున్నాయి కానీ యూరియా దొరకడంలేదని ఆరోపించారు యూరియా కోసం కుటుంబం మొత్తం రోడ్డు మీదకు వచ్చే పరిస్థితి వచ్చింది కాంగ్రెస్ హామీలు రైతులు అడగడం లేదు యూరియా కావాలని రైతులు అడుగుతున్నారని పేర్కొన్నారు కేసీఆర్ యూరియా ఇబ్బంది లేకుండా ఎట్లా ఇచ్చారని రేవంత్ రెడ్డి యూరియా ఎందుకు ఇవ్వలేకపోతున్నారు రైతులను దొంగలుగా రేవంత్ రెడ్డి చిత్రీకరిస్తున్నారు రైతులు యూరియా బస్తా కోసం ఆదుకునే స్థితికి రేవంత్ రెడ్డి తెచ్చారని కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసినందుకు ఎల్లారెడ్డిపేటలో శేఖర్ అనే రైతు తన చెప్పుతో కొట్టుకున్నారని విమర్శించారు ఈ ప్రెస్ మీట్ లో బీసీ కమిషన్ మాజీ సభ్యుడు శుభప్రద్ పటేల్ ,ఎల్లారెడ్డి బీ ఆర్ ఎస్ నేతలు శ్రీనివాస్ నాయక్ ,శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ‘రైజింగ్ తెలంగాణ’లో భాగస్వామ్యం అవ్వండి

**పరిశ్రమల ఏర్పాటుకు అన్ని రకాలుగా అనుకూలం**

**పెట్టుబడులు పెట్టండి... రాష్ట్ర పురోగతిలో పాలు పంచుకోండి**

**గల్ఫ్ పారిశ్రామికవేత్తలు, ఎన్ఆర్ఐలకు మంత్రి శ్రీధర్ బాబు ఆహ్వానం**






రైజింగ్ తెలంగాణ’లో భాగస్వామ్యం కావాలని గల్ఫ్ పారిశ్రామికవేత్తలు, ప్రవాస భారతీయులను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కోరారు. పరిశ్రమల ఏర్పాటుకు అన్ని రకాలుగా అనుకూలంగా ఉన్న తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించారు. ‘సౌత్ ఇండియన్ ఇంటర్నేషనల్ వీకెండ్ %-% దుబాయి 2025’లో భాగంగా యూఏఈలో నిర్వహించిన సౌత్ ఇండియన్ బిజినెస్ అచీవర్స్ అవార్డు(సైబా)ల ప్రదానోత్సవానికి ఆయన అతిథిగా హాజరయ్యారు. ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా నిలుస్తున్న తెలంగాణ పురోగతిని, భవిష్యత్ ప్రణాళికలను ఈ సందర్భంగా ఆయన వివరించారు. ‘భౌగోళిక విస్తీర్ణంలో 11, జనాభా పరంగా తెలంగాణ 12వ స్థానంలో ఉంది. అయినా... దేశ జీడీపీలో మా వాటా 5 శాతం కంటే ఎక్కువే. 2024%-%25 ఆర్థిక సంవత్సరంలో జీఎస్ డీపీ వృద్ధి రేటు 8.2 శాతంగా నమోదయ్యింది. ఇది జాతీయ సగటు కంటే ఎక్కువ. గత 18 నెలల్లో తెలంగాణ లైఫ్ సైన్సెస్, ఈవీ, ఏరోస్పేస్, లాజిస్టిక్స్, ఏఐ, పునరుత్పాదక ఇంధనం తదితర రంగాల్లో రూ.3.28 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించింది’ అని చెప్పారు. ‘ఎలీ లిల్లీ లాంటి అనేక ప్రపంచ దిగ్గజ సంస్థలు తెలంగాణను తమ గమ్యస్థానంగా మార్చుకున్నాయి. ఇప్పటికే యూఏఈ పెట్టుబడిదారులు రూ.2వేల కోట్లకు పైగా పెట్టుబడులు పెట్టారు. ఇది తెలంగాణ - దుబాయ్ మధ్య రోజురోజుకీ బలపడుతున్న వాణిజ్య సంబంధాలకు చిహ్నంగా భావిస్తున్నాం’ అని చెప్పారు. ‘ఇక్కడ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చే వారిని మేం కేవలం వ్యాపారవేత్తలుగా మాత్రమే చూడటం లేదు. మా రాష్ట్రాభివృద్ధిలో భాగస్వామిగా పరిగణిస్తున్నాం. ఏఐ, ఎమర్జింగ్ టెక్నాలజీస్, సైబర్ సెక్యూరిటీ, ఫిన్‌టెక్, డిజిటల్ ఎకానమీ, స్మార్ట్ మొబిలిటీ, క్లీన్ ఎనర్జీ, లైఫ్ సైన్సెస్, లాజిస్టిక్స్, వేర్ హౌజింగ్, ట్రేడ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్, ఫుడ్ ప్రాసెసింగ్, ఈవీ, ఏరో స్పేస్, డిఫెన్స్ మాన్యుఫాక్చరింగ్ తదితర రంగాల్లో అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. ప్రభుత్వం తరఫున అన్ని రకాలుగా అండగా ఉంటాం. తెలంగాణతో కలిసి పనిచేసేందుకు ముందుకు రావాలి’ అని పిలుపునిచ్చారు.

## రాష్ట్రాన్ని దౌర్భాగ్యపు సీఎం పాలిస్తున్నాడు

**బీఆర్ఎస్ నేత గట్టు రాంచందర్ రావు**




రాష్ట్రాన్ని దౌర్భాగ్యపు సీఎం పాలిస్తున్నాడు -రాష్ట్రాన్ని దౌర్భాగ్య స్థితి లోకి నెట్టేస్తున్నాడు ...క్రిమినల్ రాష్ట్రానికి సీఎం గా ఉన్నారని...దేశం లో అత్యధిక క్రిమినల్ కేసులున్న సీఎం గా రేవంత్ రెడ్డి ఘనత వహించారని ఆరోపించారు..అన్ని వర్గాల పట్ల సీఎం రేవంత్ రెడ్డి ది నేరపూరిత నిర్లక్ష్యం ...రేవంత్ రెడ్డి కి ఎందుకు ఓటేశామని ప్రజలు తమ చెప్పులతో తామే కొట్టుకుంటున్నారని ఆవేదన వక్తం చేశారు...హార్టికల్చర్ కు అగ్రి కల్చర్ కు తేడా తెలియని సీఎం రేవంత్ రెడ్డి ...సీఎం గా రేవంత్ రెడ్డి ని కాంగ్రెస్ ఎలా భరిస్తుందో ?...సీఎం గా రేవంత్ రెడ్డి కాంగ్రెస్ కు ఆత్మహత్య తో సమానం ...నిజంగా వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చినవాడు అయితే రేవంత్ రెడ్డి ఎరువుల కొరత నిజమే అని ఒప్పుకునే వాడని...ఇపుడు ఎరువుల కొరత లేదంటున్నాడు ..రేపు తెలంగాణ లో రేవంత్ రెడ్డి అసలు రైతులే లేరని అన్నా అంటారని...పైన మేనేజ్ మెంట్ -కింద బిజినెస్ అన్నట్టుగా ఉంది రేవంత్ తీరు ...పాలన మీద కన్నా పక్కోడు కుర్చీ గుంజుకుంటారనే భయం తో రేవంత్ పాలిస్తున్నాడని తెలిపారురాష్ట్రాన్ని అదోగతి పాలు చేస్తున్నారుక్రిమినల్ చేతిలో రాజ్యం ఉంటే ఏ విధంగా ఉంటుందో తెలంగాణ పరిస్థితి అలా తయారు అయిందని దేశంలో క్రిమినల్ కేసులు ఉన్న ముఖ్యమంత్రుల్లో 89 కేసులతో సీఎం రేవంత్ రెడ్డి మొదటి స్థానంలో వున్నారని గుర్తు చేశారుఏపీ సీఎం చంద్రబాబు నాయుడు రెండవ స్థానంలో ఉన్నారనిరాష్ట్రంలో క్రిమినల్ చర్యలతో ప్రభుత్వం అణచివేతకు గురిచేస్తోందిరాష్ట్రంలో ఎమర్జెన్సీ పాలన కనపడుతుందని ఆరోపించారుచదువు గురించి తెలియదు కానీ విద్యా శాఖా మంత్రి రేవంత్ రెడ్డిఅని లా అండ్ ఆర్డర్ గురించి తెలియదు కానీ రేవంత్ రెడ్డి హెూంశాఖ మంత్రి అన్నింటికి మించి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి ఒక్క యూరియా బస్తా కోసం రెండు రోజులు పడిగాపులు కాయాల్సి వస్తుంది రైతులను సినిమా హాల్ లో టిక్కెట్లతో సీఎం పోల్చారని మండిపడ్డారు హార్టీకల్చర్ కు అగ్రికల్చర్ కు సీఎం రేవంత్ రెడ్డికి తేడా తెలియదని రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ వాళ్లు ఎట్లా భరిస్తున్నారో అర్థంకావడం లేదన్నారు రేవంత్ రెడ్డి సీఎం అంటే అసహ్యం వేస్తోందని రేవంత్ రెడ్డి బీజేపీ చెప్పింది వింటున్నారని ఆరోపించారు రేవంత్ రెడ్డికి,మోడీకి భార్యా,భర్తల బంధం నడుస్తోందని రాహుల్ గాంధీ మాట రేవంత్ రెడ్డి వినడని హెలికాప్టర్లు,డబ్బులు పంపించి కాంగ్రెస్ హై కమాండ్ ను మేనేజ్ చేస్తున్నారు రేవంత్ రెడ్డి అనుచరులు భూముల కబ్జా కోసం రెక్కీ నిర్వహిస్తున్నారని విమర్శించారు గిరిజనులు,బీసీలను రేవంత్ రెడ్డి అవమానిస్తున్నారని రేవంత్ రెడ్డి చపరిచితుడు సోనియాగాంధీని బలిదేవత అని అన్నారు ఇప్పుడు దేవత అంటున్నారని పేర్కొన్నారు కె.వి.పి ని పాతాళ భైరవుడు అన్నారు ఇప్పుడు చాణిక్యుడు అని రేవంత్ రెడ్డి అంటున్నారు ఈ ప్రెస్ మీట్ లో బీ ఆర్ ఎస్ నేతలు బాపు రెడ్డి ,బొమ్మెర రామమూర్తి తదితరులు పాల్గొన్నారు

## 1.50 లక్షల డిఫెన్స్ మద్యం బాటిల్ లో పట్టివేత..



**ఒకటి అరెస్ట్ బైక్ స్వాధీనం.**

చేతులు ముడుచుకొని ఇంట్లో కూర్చోవడం కంటే ఏదో ఒక పని చేసుకుని ఉపాధి పొందుతున్న వారి సంఖ్య అనేకం. కానీ.. కుషాయిగూడలో వీర స్వాములు (47) అనే వ్యక్తి ఏమీ పని లేదని డిఫెన్స్ మద్యం బాటిల్ల అమ్మకాలకు దిగాడు. డిఫెన్స్ క్యాంటీన్లో మద్యం తీసుకునే వారితో పరిచయం ఏర్పరచుకొని వారి వద్ద మద్యం బాటిల్ల ను తక్కువ ధరలకు కొనుగోలు చేసి నికాసైన డిఫెన్స్ మద్యం అంటూ అమ్మకాలు జరుపుతూ సొమ్ము చేసుకుంటున్నాడు. ఈ సమాచారం అందుకున్న మల్కాజిగిరి ఎక్సైజ్ ఏ ఈ ఎస్ ముకుంద రెడ్డి, సీఐ చంద్రశేఖర్, కుమారస్వామి, సంధ్యారాణి ఎస్ఐలు తోపాటు సిబ్బంది కలిసి త్రిశూల్ బార్ ఈసీఐఎల్ రోడ్లో వీరస్వామి ఇంట్లో బాటిలను స్వాధీనం చేసుకున్నారు. పట్టుకున్నటువంటి 50 మద్యం బాటిల్ విలువ రూ. లక్షన్నరగా ఉంటుందని అంచనా వేశారు. ఈ కేసులో నిందితుడు వీరస్వామితోపాటు అతని వినియోగిస్తున్నటువంటి బైక్కు సెల్ఫోన్లు స్వాధీనం చేసుకొని మల్కాజిగిరి స్టేషన్ కు తరలించారు. మద్యం పార్టీలను పట్టుకున్నటువంటి ఎక్సైజ్ సిబ్బందిని ఎక్సైజ్ సూపర్డెంట్ నవీన్ అభినందించారు.

### నూతన దంపతులు జయా - చైతన్య రెడ్డి లను ఆశీర్వదించిన హర్యాన మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ

**సంగారెడ్డి లోని ఇంటికి వచ్చి కొత్త బట్టలు పెట్టి ఆశీర్వదించిన దత్తాత్రేయ**

**సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా అడిగి మరీ ఆయన కోటాలో నిర్మల కు కార్పొరేషన్ చైర్మెన్ పదవి ఇచ్చారు**

**దత్తాత్రేయ కు వివరించిన జగ్గారెడ్డి**

**...తాను రాసిన ‘ప్రజల కథే నా ఆత్మకథ ‘ పుస్తకాన్ని జగ్గారెడ్డికి అందించిన దత్తాత్రేయ**

**...అక్టోబర్ 3న హైదరాబాద్ లో జరిగే అలయ్ బలయ్ కార్యక్రమానికి జగ్గారెడ్డిని ఆహ్వానించిన మాజీ గవర్నర్**



మాజీ గవర్నర్ దత్తాత్రేయ, జగ్గారెడ్డి మధ్య ఆసక్తికర సంభాషణలు జరిగాయి...దత్తాత్రేయతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్న జగ్గారెడ్డి... పార్టీలకతీతంగా మీరు ఏవిధంగానైతే మీరు సేవలు చేశారో మిమ్మల్ని స్ఫూర్తిగా తీసుకొని నేను మీలాగే పార్టీలకతీతంగా సేవ చేస్తున్నానని దత్తాత్రేయ కు తెలిపిన జగ్గారెడ్డి.... ఆరోజుల్లో పనికోసం తన వద్దకు వచ్చే వారికి దత్తాత్రేయ చిట్టీ రాసిచ్చేవారనీ , పని పూర్తయిందా ? లేదా? అన్న విషయాన్ని సైతం వాకబు చేసేవారని జగ్గారెడ్డి గుర్తు చేశారు.... తానూ దత్తాత్రేయ నుండి కొన్ని విషయాలను నేర్చుకున్నాననీ ఆయన స్ఫూర్తి తో ప్రజా సేవ చేస్తున్నానని జగ్గారెడ్డి దత్తాత్రేయ కు వివరించారు....లాలాగూడ రామాలయంలో దత్తాత్రేయ సమక్షంలోనే తన పెళ్లి జరిగిందని జగ్గారెడ్డి గుర్తు చేశారు..... గత ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా మీరు పార్టీ కోసం ఎంతో పనిచేశారన్నారు.....మీకు నియోజకవర్గం లో ప్రోటోకాల్ ఉండాలని, సీఎం గా తన కోటాలో నా భార్య నిర్మల కు కార్పొరేషన్ చైర్మెన్ ఇస్తానని అన్నారు... ఈ పదవి సీఎం గా నా కోటాలో ఇస్తున్నానని, రాహుల్ గాంధీ గారి కి కూడా ఇదే విషయం చెబుతానని సీఎం రేవంత్ రెడ్డి అన్నారని దత్తాత్రేయ కు వివరించిన జగ్గారెడ్డి.... టీజీఐఐసి చైర్మెన్ ఇవ్వాలని తాను అడిగానని, అడిగిన విధంగానే సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చాడని జగ్గారెడ్డి దత్తాత్రేయ కు తెలిపారు..... ఆరోజుల్లో నలభై ఏళ్ల క్రితం దత్తాత్రేయ తో కలిసి పనిచేసిన పన్యాల ప్రభాకర్, బిహెచ్ఈఎల్ అంజయ్య, మిఠాయి నారాయణ, మిఠాయి వీరన్న, రెడ్డి పల్లి విఠల్ గౌడ్, బెస్త నర్సింగ్, తోపాజి అనంత్ కిషన్ తదితరుల జ్ఞాపకాల ను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు

# జీఎస్టీ పన్నుల భారం తగ్గింపు పట్ల బిజెపి శ్రేణుల సంబరాలు.

**జిల్లా వ్యాప్తంగా ప్రధాని మోదీకి చిత్రపటానికి పాలాభిషేకం...**
**ప్రజలకు భారీ ఊరట కలిగించే నిర్ణయం మోడీ ప్రభుత్వం తీసుకుంది...**
**బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి....**

నరేంద్ర మోదీ ప్రభుత్వం జీఎస్టీని సులభతరం చేస్తూ, పేద, రైతు, మధ్యతరగతి ప్రజలకు ఊరట కలిగించే నిర్ణయాలు తీసుకోవడం పట్ల బిజెపి శ్రేణులు సంబరాలు చేపట్టారు. జిల్లావ్యాప్తంగా ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేక కార్యక్రమాలు చేపట్టి, కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. హుజురాబాద్ బిజెపి శ్రేణుల ఆధ్వర్యంలో జరిగిన ప్రధాని మోదీ చిత్రపట పాలాభిషేకం కార్యక్రమానికి బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోదీ ప్రభుత్వం ఎల్లప్పుడూ పేదల సంక్షేమమే ధ్యేయంగా తీసుకుని ముందుకెళ్తోందన్నారు. తాజాగా జీఎస్టీ తగ్గింపు నిర్ణయం వల్ల ప్రతీ పేద, మధ్యతరగతి కుటుంబానికి నేరుగా లాభం చేకూరబోతుందని తెలిపారు. దినసరి అవసరాల వస్తువులు, గృహ వినియోగ వస్తువులపై ధరలు తగ్గడం వల్ల జీవన వ్యయం గణనీయంగా తగ్గనుందని, పండుగల సమయంలో పేద కుటుంబాలకు ఇది నిజమైన బహుమతి అన్నారు. కాంగ్రెస్ పాలనలో పెరిగిన ధరలు, పెరిగిన పన్నుల భారం వల్ల ఇబ్బందులు పడుతున్న సామాన్య ప్రజలకు మోదీ జీఎస్టీ సంస్కరణలు ఊరట కలిగిస్తున్నాయన్నారు.. ఇది కేవలం ఆర్థిక ఉపశమనం మాత్రమే కాదు, పేదల అభ్యున్నతి పట్ల మోదీ ప్రభుత్వ నిబద్ధతకు నిలువుటద్దం లాంటిదన్నారు.

దసరా %-% బతుకమ్మ పండుగకు ముందే పేదలకు మోదీ గిఫ్ట్ ఇచ్చారని , పండుగలో పేద కుటుంబాలు కూడా సంతోషంగా కొనుగోలు చేయగలిగేలా జీఎస్టీ పన్నుల భారాన్ని తగ్గించడం హర్షనీయమన్నారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం ఎల్లప్పుడూ పేదల సంక్షేమం కోసం కృషి చేస్తోందని , పేద కుటుంబాల రోజువారీ ఖర్చులు తగ్గించడమే లక్ష్యం గా పనిచేస్తుందన్నారు. ఇంటి కి అవసరమైన నూనె, పేస్టు, సబ్బు, షాంపూ, బేబీ డైపర్స్.. ఇలా అనేక నిత్యవసర వస్తువులన్నింటినీ 18 శాతంనుంచి కేవలం 5 శాతం కి తగ్గించడం శుభపరిణామం అన్నారు. దీంతో రోజువారీ అవసరాలపై ప్రజలకు భారీ ఉపశమనం లభించనుందన్నారు.

సెప్టెంబర్ 22 నుంచి నూతన జీఎస్టీ అమల్లోకి



రానుందనన్నారు. రాబోయే దసరా దీపావళి పండుగకు మిఠాయిలు, బట్టలు, వాహనాలు, ఎలక్ట్రానిక్స్ ఇవన్నీ ఇక మరింత చౌకగా లభించనున్నాయని తెలిపారు. ప్రధాని మోదీ నిజాయితీ గల పాలన వల్లే ఇది సాధ్యమని, మహిళలు, రైతులు, విద్యార్థులు, వ్యాపారులు అందరికీ లాభం జరగనుందని తెలిపారు. ముఖ్యంగా ఆరోగ్యరంగానికి భారీ ఊరట లభించనుందని, ఆరోగ్య రంగంలో పేదలకు పెద్ద ఊరట కలిగించేలా జీఎస్టీ లో నిర్ణయాలు తీసుకున్నారని , హెల్త్ సెక్టార్ అవసరమయ్యే మందులు, పాలసీలు చాలా చౌక ధరలకే లభించనున్నాయన్నారు. ఇందులో ముఖ్యంగా హెల్త్ , లైఫ్ ఇన్స్యూరెన్స్ పై జీఎస్టీ 18 శాతం నుంచి నిల్ కి తీసుకువచ్చారని , ఇది గొప్ప పరిణామమన్నారు.

రైతులకు ఎల్లప్పుడూ అండగా నిలిచేది మోదీ ప్రభుత్వమేనని, కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చారిత్రక నిర్ణయాలు రైతుల ఆదాయం రెట్టింపు అయ్యేలా అనేక సంక్షేమ పథకాల తో లబ్ధి చేకూరేలా ఉన్నాయన్నారు. ఇప్పుడు వ్యవసాయ యంత్రాలు, కోత, విత్తనాల పరికరాలు ,ఇవన్నీ 12 శాతం నుంచి 5 శాతం కి తగించిందన్నారు. రైతు ఖర్చులు తగ్గి ఉత్పత్తి పెరిగేలా మోదీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని చెప్పారు. అలాగేపేద పిల్లలకు నాణ్యమైన విద్య అందించే మోదీ ప్రభుత్వ సంకల్పం తో ముందుకు కొనసాగుతుందని తెలిపారు.

మ్యాప్స్, పుస్తకాలు, నోట్‌బుక్స్, పెన్సిల్స్, ఎరైజర్స్.. ఇటువంటివన్నింటిపై జీఎస్టీ మినహాయింపు లభించిందని తెలిపారు. విద్యార్థులపై భారమయ్యే పన్నులు తగ్గించి, విద్య ఖర్చులు తక్కువ చేశారన్నారు. మధ్యతరగతి కుటుంబాల కలల వాహనాలు ఇప్పుడు మరింత అందుబాటులో ఉండేలా.. సామాన్యుడి కలల వాహనాలు ఇక మరింత తక్కువ ధరకు లభించనున్నాయన్నారు.

పెట్రోల్, డీజిల్ హైబ్రిడ్ కార్లపై , త్రిచక్ర వాహనాలు , బైకులు , సరుకు వాహనాలు ల జీఎస్టీ 28 శాతం నుంచి 18 శాతం కు తగ్గించారనన్నారు. ఎలక్ట్రానిక్స్ వస్తువులు పరికరాలుమరింత చౌకగా లభించనున్నాయన్నారు.

ఇంటి సదుపాయాలు తక్కువ ధరలో అందేలా మోదీ ప్రభుత్వం జీఎస్టీ లో పెనుమార్పులు మార్పులు చేసిందన్నారు. ప్రాసెస్ రిఫార్మ్స్ %-%ఎం ఎస్ ఎం ఈ కి పెద్ద వరం లాంటిదని , ఆటోమేటిక్ రిజిస్ట్రేషన్ 3 రోజుల్లో జరగనుందని, సులభమైన రీఫండ్ సిస్టమ్, జీరో రేటెడ్ సప్లైలు జరిగి చిన్న వ్యాపారాలు, ఎం ఎస్ ఎం ఈ కి భారీగా ప్రయోజనం జరగనుందన్నారు. మోదీ పాలనలో ధరల భారం నుంచి ఉపశమనం ఉపశమనం లభించి అభివృద్ధి పతంలో దూసుకుపోతుందన్నారు

నీతి గల, నిజాయితీ గల మోదీ ప్రభుత్వంలో సామాన్య ప్రజలపై పన్నుల భారం భారీగా తగ్గిందని, వినియోగదారులకు ఉపశమనం కలిగించేలా నిర్ణయాలు తీసుకున్న కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని మోదీకి బిజెపి జిల్లా శాఖ పక్షాన ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. ముఖ్యంగా కాంగ్రెస్ పాలనలో భారమైన పన్నులతో ప్రజలు అల్లాడిపోతున్నారని తెలిపారు. అటు తెలంగాణలోనూ, ఇతర కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లోనూ ప్రజలపై ట్యాక్స్‌లు విపరీతంగా వేస్తున్నారన్నారు. విద్యుత్ చార్జీలు పెంపు, ఇంధన ధరలు పెంపు, మద్యం ధరలు పెంపు, రిజిస్ట్రేషన్ చార్జీలు పెంపు, బస్సు చార్జీలు పెంపుఇలా అన్నీ సామాన్యుడి జీవితాన్ని మరింత కష్టతరం చేస్తున్నాయన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అభివృద్ధి పూర్తిగా ఆగిపోయిందని, పెట్టుబడులు రావడం లేదనీ, పరిశ్రమలు కుదేలవుతున్నాయనీ, , రైతులు%-%ఉద్యోగులు నిరాశ చెందుతున్నారనీ ఘాటుగా విమర్శించారు.

ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజుగారు జిల్లా కార్యవర్గ సభ్యులు గంగిశెట్టి ప్రభాకర్ తూముల శ్రీనివాస్ జిల్లా కౌన్సిల్ మెంబర్ రావుల వేణు పట్టణ మాజీ అధ్యక్షులు గంగిశెట్టిరాజు పట్టణ నాయకులు నల్ల సుమన్ కొల్లిపాక శ్రీనివాస్ ఎండి అజార్ సబ్బని రమేష్ యాంసాని శశిధర్ బోరగాలసారయ్య నరాల రాజశేఖర్ పడారి కొమరయ్య మండల నాయకులు కొండల్ రెడ్డి చైతన్య రెడ్డి మర్రి రవీందర్ చీదురాల శ్రీనివాస్ లక్ష్మి దేవరాజ్ పృథ్వీ ఒడ్నాల చంద్రిక మోతే తిరుపతి పోతులసంజీవ్ , నాంపల్లి సుమన్ కొడిమ్యాల పవన్ గుర్రం సంతోష్ కొలిపాక వెంకటేష్ రాపాక రాజు యాట రాజేష్ గుడిపాటి కొండల్ రెడ్డి ఆవుల సదయ్య భాస్కర్ యాదవ్ సొల్లుసాల్మోహన్ తాళ్లపల్లి దేవేంద్ర గరిగే శివకృష్ణ డోరిఐలయ్య క్యాస వెంకటేష్ నీలం రవీందర్ గంధం అనిల్ తూర్పాటి రాజశేఖర్ తూర్పాటి సురేష్ తూర్పాటి రాజ్ కుమార్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే పండుగ సీజన్లో సికింద్రాబాద్ స్టేషన్‌లో ప్రయాణీకుల రద్దీని నిర్వహించడానికి సమాయత్తమౌతున్న దక్షిణ మధ్య రైల్వే.

ప్రయాణీకుల కదలికలపై జోన్ శాస్త్రీయ అధ్యయనం నిర్వహించి మరియు సమగ్ర జనసమూహ నిర్వహణ ప్రణాళికను రూపొందించిందది.

సికింద్రాబాద్ స్టేషన్‌లో పండుగ రద్దీని నిర్వహించడానికి దక్షిణ మధ్య రైల్వే సమగ్ర ప్రణాళికను రూపొందించింది. గడచిన సంవత్సరాల మాదిరిగానే, జంట నగర ప్రాంతంలోని వివిధ స్టేషన్ల నుండి ప్రసిద్ధ గమ్యస్థానాలకు అదనపు రైలు సర్వీసులు నడపబడతాయి. అయితే, సికింద్రాబాద్‌లోని ప్రధాన పునరాభివృద్ధి పనుల దృష్ట్యా, టెర్మినల్ భవనాల ప్రధాన భాగాలు మరియు ఒక ఫుట్ ఓవర్ బ్రిడ్జి పనిచేయవు. సికింద్రాబాద్ స్టేషన్‌లో ప్రయాణీకుల రద్దీని తగ్గించడానికి మరియు రద్దీని నియంత్రించడానికి దక్షిణ మధ్య రైల్వే ఒక సమగ్ర ప్రణాళికను ప్రారంభించింది

సికింద్రాబాద్ స్టేషన్

సికింద్రాబాద్ స్టేషన్‌లో సాధారణ రోజుల్లో రోజుకు 1.3 లక్షల మంది ప్రయాణికులు మరియు పండుగ కాలంలో రోజుకు 2 లక్షలకు పైగా ప్రయాణికులు వస్తుంటారు . స్టేషన్ లోపల ప్రయాణీకుల ప్రవాహాన్ని అర్థం చేసుకోవడానికి, 2 రోజులలో వివరణాత్మక అధ్యయనం నిర్వహించబడింది. ఈ అధ్యయనం ప్రకారం ?ప్లాట్ఫారం-1 వైపు ప్రయాణీకులకు ప్రవేశ/నిష్క్రమణ మార్గంగా ప్రసిద్ధి చెందింది: రిజర్వేషన్ లేని ప్రయాణీకులలో దాదాపు 80-90 శాతం మంది సికింద్రాబాద్ స్టేషన్ లోని ప్లాట్ఫాం నంబర్ -1 వైపును ఉపయోగిస్తున్నారు ఎందుకంటే ఇది ప్లాట్ ఫారం 10 వైపు స్టేషన్‌తో పోలిస్తే ఆర్టీసీ బస్సులు, మెట్రోలు మరియు హోటళ్లతో బాగా అనుసంధానించబడి ఉంది. ? ఉదయం 5.00-8.00 గంటలు మరియు సాయంత్రం 21.00-23.00 గంటల రద్దీ సమయాల్లో ఫుట్ ఓవర్ బ్రిడ్జిల ప్లాట్‌ఫామ్ మెట్ల ద్వారా గంటకు 10,000 కంటే ఎక్కువ మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తారు మరియు ఇది తీవ్ర రద్దీగా పరిగణించబడుతుంది. సికింద్రాబాద్ స్టేషన్ లోపల రద్దీని తగ్గించడానికి వ్యూహాలుi. సికింద్రాబాద్ స్టేషన్ రాకుండా కొన్ని రైళ్ల మళ్లింపు: దక్షిణ మధ్య రైల్వే రద్దీ సమయాల్లో కొన్ని రైళ్లను సనత్‌నగర్-అమ్ముగూడ-మౌలా అలీ-చర్లపల్లి మీదుగా మళ్లించడం, చర్లపల్లి వంటి శాటిలైట్ స్టేషన్లలో అదనపు హాల్ట్‌లను ఏర్పాటు చేయడం గురించి ఆలోచిస్తోంది. ii. నియమించబడిన ప్యాసింజర్ హోల్డింగ్ ప్రాంతలా ఏర్పాటు:పెద్ద సంఖ్యలో ప్రయాణికులు స్టేషన్‌లోకి ప్రవేశించి ప్లాట్‌ఫామ్ మరియు ఫుట్ ఓవర్ బ్రిడ్జివద్ద వేచి ఉంటారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ లో టిక్కెట్లు తీసుకునే ప్రాంతం వెలుపల, ప్లాట్ ఫారమ్-1మరియు ప్లాట్ ఫారం 10 వైపులా హోల్డింగ్ ప్రాంతాలను కేటాయించింది, ఇక్కడ ప్రయాణికులు రైలు వచ్చే సమయం వరకు వేచి ఉండవచ్చు. పిఎఫ్ -1 వైపు, రెండు హోల్డింగ్ ప్రాంతాలు, ఒకటి గేట్ నంబర్ 2 వద్ద మరియు మరొకటి గేట్ నంబర్ 5 దగ్గర 1500 మంది ప్రయాణికుల సామర్థ్యంతో అందుబాటులో ఉంటుంది. ప్లాట్‌ఫామ్ నంబర్ 10 వద్ద, 1125 మంది ప్రయాణికుల సామర్థ్యంతో గేట్ నంబర్ 8 వద్ద ఒక హోల్డింగ్ ప్రాంతం అందుబాటులో ఉంటుంది. స్టేషన్‌లో నావిగేట్ చేయడానికి సంకేతాలను ఉపయోగించాలని మరియు ప్రకటనలను అనుసరించాలని ప్రయాణికులకు విజ్ఞప్తి చేయబడింది. iii. ప్లాట్ ఫారమ్ 1 నుండి సికింద్రాబాద్ (పశ్చిమ) మెట్రోకు కొత్త ప్రవేశం/నిష్క్రమణ: ప్రవేశించే మరియు నిష్క్రమించే ప్రయాణీకులను వేరు చేయడానికి, పి.ఎఫ్ 1 నుండి సికింద్రాబాద్ (పశ్చిమ) మెట్రో స్టేషన్‌కు కొత్త ప్రవేశం/నిష్క్రమణను నిర్మిస్తున్నారు. iv.ట్రాఫిక్ క్రమబద్ధీకరణ మరియు ప్రయాణీకుల రాకపోకల ప్రవాహం: కార్లు/టాక్సీలు/క్యాబ్‌లలో ప్రయాణించే ప్రయాణీకులు ప్లాట్ ఫారం 1 వైపు కాకుండా టెర్మినల్ యొక్క ప్లాట్ ఫారం 10 వైపు ఉపయోగించమని ప్రోత్సహించబడి నది. ప్లాట్ ఫారం 1 వైపు పికప్/డ్రాప్ ఆఫ్ బేలు మరియు పార్కింగ్ సౌకర్యం పరిమితంగా మాత్రమే అందుబాటులో ఉన్నాయి. ప్లాట్ ఫామ్ 10 వైపు 200 కార్లను ఉంచడానికి కొత్త బేస్‌మెంట్ పార్కింగ్ అందుబాటులో ఉంది. ప్రైవేట్ కార్లలో ప్రయాణించే ప్రయాణీకులు ప్లాట్ ఫారం 10 వైపు పార్కింగ్ సౌకర్యాన్ని పొందమని ప్రోత్సహించబడి నది. ప్లాట్‌ఫారమ్ నంబర్ 10 వైపు నుండి స్టేషన్‌లోకి ప్రవేశించేటప్పుడు ఫోర్ వీలర్ల కోసం అమలు చేయబడిన 12 నిమిషాల ఎంట్రీ/ఎగ్జిట్ టోల్ గేట్ ఇప్పుడు వాడుకలో లేదు. ఈ విషయంలో స్టేషన్‌లో రద్దీ మరియు వాహనాల రద్దీని నిర్వహించడానికి ప్రభుత్వ రైల్వే పోలీసులు, నగర పోలీసులు మరియు రోడ్డు రవాణా సంస్థతో సన్నిహిత సమన్వయం ప్రణాళిక చేయబడింది. క్రాస్-ఫ్లో మరియు రద్దీని తొలగించడానికి, కీలకమైనఫుట్ ఓవర్ బ్రిడ్జి ల్యాండింగ్‌లను వన్-వేగా చేస్తారు మరియు ప్రయాణికులను రద్దీ సమయాల్లో (04:00-09:00 %a% 20:00-23:00) సిబ్బంది మరియు స్పష్టమైన సంకేతాల ద్వారా నిర్దిష్ట దిశకు మార్గనిర్దేశం చేస్తారు. స్పష్టత కోసం ప్రయాణీకులు సంకేతాలు/ప్రకటనలను అనుసరించాలని సూచించారు. %జ%. మెరుగైన టికెటింగ్ మరియు ప్రయాణీకుల సౌకర్యాలు: అదనపు హెల్ప్ డెస్కులు/ఎంక్వైరీ కౌంటర్లు కూడా పనిచేస్తాయి. రైలు కదలికను పర్యవేక్షించడానికి మరియు స్టేషన్‌లో జనసమూహాన్ని పర్యవేక్షించడానికి సీనియర్ రైల్వే అధికారులు 24 గంటలూ విధుల్లో ఉంటారు. సులభంగా మరియు త్వరగా టికెట్ జారీ చేయడానికి అదనపు టికెట్ కౌంటర్లు మరియు ఆటోమేటిక్ టికెట్ వెండింగ్ మెషీన్లు పనిచేస్తాయి.

2. ప్రయాణీకులకు విజ్ఞప్తి:

i. నడుస్తున్న రైలు గురించిన తాజా సమాచారం మరియు ప్లాట్‌ఫామ్ నామినేషన్ కోసం ప్రయాణీకులు ఐఓఎస్ / ఆండ్రాయిడ్ లో రైల్ వన్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని ప్రోత్సహించబడింది. ప్రయాణీకులు టిక్కెట్లు కొనుగోలు చేయడానికి, ఆహారాన్ని ఆర్డర్ చేయడానికి మరియు ఫిర్యాదులను నమోదు చేయడానికి కూడా రైల్ వన్ యాప్ ని ఉపయోగించవచ్చు.

ii. ప్రయాణీకులు ప్రత్యేకంగా ప్లాట్‌ఫామ్ 10 (భోయిగూడ) వైపు ప్రవేశ ద్వారం ఉపయోగించాలని అభ్యర్థిస్తున్నారు. ఇది విశాలమైనది, అప్రోచ్ రోడ్లు, ఫుట్ ఓవర్ బ్రిడ్జి , లిఫ్ట్‌లతో బాగా అనుసంధానించబడి ఉంది మరియు తగినంత పార్కింగ్‌ను అందిస్తుంది.

iii. రైలు షెడ్యూల్ చేసిన సమయాల ప్రకారం ప్రయాణికులు స్టేషన్‌కు చేరుకోవాలని ప్రోత్సహించదమైంది .

iv. మెరుగైన నిఘాతో స్టేషన్‌లో రద్దీని నిరంతరం పర్యవేక్షించడానికి సికింద్రాబాద్ డివిజన్ 24x7 కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసింది. ఏదైనా సహాయం అవసరమైతే ప్రయాణీకులు హెల్ప్ డెస్కులు/ఎంక్వైరీతో పాటు మోహరించిన ఆర్. పి .ఎఫ్ మరియు టికెట్ తనిఖీ సిబ్బంది సహాయం తీసుకోవాలని అభ్యర్థిస్తున్నారు.

v. సికింద్రాబాద్ స్టేషన్‌లో రద్దీ నియంత్రణ చర్యలు సెప్టెంబర్ చివరి వారం నుండి, అంటే దసరా పండుగ / సెలవుల ప్రారంభం నుండి అమలు చేయబడతాయి మరియు అదనపు రద్దీని సమర్థవంతంగా నిర్వహించడానికి దసరా, దీపావళి మరియు ఛత్ పూజ సీజన్ వరకు కొనసాగుతాయి.

# గణేష్ మండపాల కు ఉచిత విద్యుత్ ఇస్తోంది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం

**ఖైరతాబాద్ వినాయకుడిని దర్శించుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్,మేయర్ గద్వాల విజయ లక్ష్మీ,ఎమ్మెల్యే దానం నాగేందర్, ఎమ్మెల్సీ బలమురి వెంకట్..**
**పొన్నం ప్రభాకర్, హైదరాబాద్ ఇంఛార్జి మంత్రి**



రాష్ట్ర వ్యాప్తంగా గణేష్ నవరాత్రులు ఘనంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు నేడు గణేష్ నిమజ్జన కార్యక్రమం కోసం ఏర్పాట్లు కొనసాగుతున్నాయని దేశంలోనే గణేష్ మండపాల కు ఉచిత విద్యుత్ ఇస్తోంది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఖైతాబాద్ గణపతికి లక్షల్లో భక్తులు దర్శనం చేసుకున్నారు ఖైరతబాద్ మహా గణపతి నీ దర్శనం చేసుకోవడం ఆనందంగా ఉందని అన్నారు రాష్ట్ర ప్రజలు పాడిపంటలు, సుఖ సంతోషల తో ఉండాలి అని కోరుకున్నారు ప్రజా పాలనలో ప్రజలకు మరింత సేవచేసేలా, రాష్ట్ర అభివృద్ధికి ఆ విగ్నేశ్వరుడి ఆశీసులు ఉండాలనీ కోరుకున్నఅని అన్నారు హైద్రాబాద్ నగర రోడ్ల విస్తరణ, అభివృద్ధి కి ప్రభుత్వం ప్రతేక చర్యలు తీసుకుంటున్నాం హైద్రాబాద్ లో బోనాలు, ఇప్పుడు గణేష్ ఉత్సవాలు మరో 15 రోజుల్లో బతుకమ్మా ఉత్సవాలు జరుగుతున్నాయని గంగ యమున తేహజిబ్ అన్నట్టుగా హైదరాబద్ లో పండగలను ఘనంగా నిర్వహిస్తున్నాం 71 వ సంవత్సరం ఖైరతాబాద్ గణేష్ ఉస్థవలను విజయ వంతం చేసిన ఉస్తవ సమితి కి, అధికారులకు ధన్యవాదాలు ప్రతి ఒక్కరి పై ఆ భగవంతుడి విఘ్నేశ్వరుడి ఆశీర్వాదం ఉండాలని కోరుకుంటున్నఅని అన్నారు

# ఏపీ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గా కపిర శ్రీనివాసులు

**కపిర దంపతులను సన్మానించిన బీస్ కార్యవర్గం**
**ప్రజాసేవకు దక్కిన గుర్తింపు : బీస్ నేతలు**

ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గా సిటీ నియోజకవర్గానికి చెందిన కపిర శ్రీనివాసులును ప్రభుత్వం నియమించటం పట్ల హర్షం వ్యక్తమవుతోంది. ఈ సందర్భంగా బీస్ కార్యవర్గం కపిర శ్రీనివాసులు, ఆయన సతీమణి కపిర రేవతిలను ఘనంగా సన్మానించి, వారికి అభినందనలు తెలియజేసింది.

నగరంలో ప్రజాసేవ కోసం కపిర శ్రీనివాసులు, ఆయన సతీమణి రేవతి చేస్తున్న కృషికి ఈ గుర్తింపు లభించిందని బీస్ నేత అనీల్ కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, సునీల్ కుమార్, అంకయ్య, మునిశేఖర్, రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్ - సూపర్ హిట్ కు పటిష్ట ఏర్పాట్లు

**సి.ఎం. పర్యటనకు భారీ బందోబస్తు**
**వాహనాల పార్కింగ్ ఏర్పాట్లను పరిశీలించిన నేతలు**

ఈ నెల 10వ తేదీన అనంతపురంలో జరగనున్న ప్రతిష్టాత్మకమైన "సూపర్ సిక్స్ - సూపర్ హిట్" కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొంటున్న సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ రావు, ఆంధ్రప్రదేశ్ ఏ.పీ.ఐ.ఐ.సీ. చైర్మన్ ఎం.రామరాజు, డీఎస్పీ వెంకటేశ్వర్లు కలిసి వాహనాల పార్కింగ్ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని వారు అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు వారు తెలిపారు.

# ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహణ

**దేశానికి మార్గదర్శకులు ఉపాధ్యాయులు**
**నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ విజయభాస్కర్ రెడ్డి ప్రశంసలు**

దేశ మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం నెల్లూరులో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ, ఉపాధ్యాయులు దేశానికి మార్గదర్శకులని, నవ సమాజ నిర్మాణంలో గురువులు కీలక పాత్ర పోషిస్తారని అన్నారు. ఉపాధ్యాయ వృత్తి నుండి దేశ అత్యున్నత రాష్ట్రపతి స్థాయికి ఎదిగిన సర్వేపల్లి రాధాకృష్ణన్‌ను నేటితరం ఆదర్శంగా తీసుకోవాలని ఆయన సూచించారు. విద్యార్థులు క్రమశిక్షణతో మెలుగుతూ మంచి చదువులు చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

**అప్స ఆధ్వర్యంలో గురుపూజోత్సవం**

ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ (అప్స) ఆధ్వర్యంలో నగరంలోని ఎన్టీఆర్ నగర్‌లో గల జీఎస్ఆర్ కల్యాణ మండపంలో జరిగిన ఈ వేడుకలకు జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్, నగరపాలక సంస్థ కమిషనర్ నందన్, వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డితో పాటు పలువురు ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా అప్స నాయకులు వారిని శాలువాలతో సత్కరించి సన్మానించారు.

**నారాయణలో ఘనంగా గురుపూజోత్సవ వేడుకలు**

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా నగరంలోని హరినాధపురం నారాయణ జూనియర్ కళాశాలలో గురుపూజోత్సవ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి ఉపాధ్యాయులను, అధ్యాపకులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి సన్మానించారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయడంలో, సమాజ నిర్మాణంలో గురువులది గొప్ప పాత్ర అని వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నారాయణ కళాశాలకు చెందిన ఏజీఎంలు, డీజీఎంలు,

# శెట్టిపల్లి భూ సమస్యలకు పరిష్కారం..

**●తొందరలోనే లబ్ధిదారులకు పట్టాలు పంపిణి : జిల్లా కలెక్టర్ వెంటేశ్వర్**

**●దశాబ్దాల సమస్యను పరిష్కరించిన కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు: ఎమ్మెల్యే ఆరణి**

**●లబ్ధిదారులకి రెండు సెంట్లు చొప్పున సకల సౌకర్యాలతో లేఔట్ నిర్మించి త్వరలోనే అందజేస్తాం: తుడా చైర్మన్**




సుదీర్ఘకాలంగా ఉన్నటువంటి శెట్టిపల్లి భూముల సమస్యను నేటితో పరిష్కారమైందని రాజకీయ మరియు పరిపాలనాపరమైన సహకారంతో సాధ్యపడిందని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. శుక్రవారం శెట్టి పల్లె భూ సమస్యల పరిష్కారంపై కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తిరుపతి ఎం.ఎల్.ఏ ఆరణి శ్రీనివాసులు, తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి, తిరుపతి మునిసిపల్ కమిషనర్ మౌర్య తో కలిసి పాల్గొన్న జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 2019లో అప్పుడున్న కలెక్టర్లు అధికారులతో చర్చించి శెట్టిపలి సమస్యను ల్యాండ్ పూలింగ్ పద్ధతిన పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. శెట్టిపల్లి లో ఉన్న హౌస్ హెూల్డ్ ఓనర్స్ కి 50: 50 రేషియోలో, అగ్రికల్చర్ ల్యాండ్ ఓనర్స్ కి 30:70 రేషియోలో హక్కులు కల్పించడం జరుగుతుందన్నారు. తుడా కి 65 ఎకరాలు, ప్రభుత్వనికి 90 ఎకరాలు వచ్చే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. ఇంటర్నల్ రోడ్స్, మాస్టర్ ప్లాన్ రోడ్స్, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ సిస్టం, త్రాగు నీరు,ఎలక్ట్రిసిటీ, పార్కుల కోసం కూడా స్థలం కేటాయించడం జరిగిందని అన్నారు. జీవో వస్తుందని ముందస్తు గా ఉహించి తుడా చైర్మన్ మేము అందరం అనేక సార్లు చర్చించి అనంతరం లేఅవుట్ వేయడానికి ఒక కొలిక్కి తీసుకొచ్చామని అన్నారు. తుడా 200 కోట్లు పెట్టుబడిపెట్టి ఇన్ఫ్రాస్ట్రక్చర్ అంతా కూడా 225 ఎకరాల్లో ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందన్నారు. ప్రభుత్వానికి 90 ఎకరాల్లో హై క్లాస్, వరల్డ్ క్లాసు ఇన్ఫ్రాస్ట్రక్చర్ టూరిజం కి ఇతరత్రా ప్రధాన ప్రాజెక్టులకు తీసుకొచ్చి తద్వారా భూముల విలువ పెరిగే విధంగా చర్యలు చేపడతామని అన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు సెప్టెంబర్ లో శెట్టిపల్లె భూములను పరిశీలించి ప్రజలను కలిసి అతి త్వరలో పరిష్కరించాలని తమకు సూచించారని వారి సూచనలను దృష్టిలో పెట్టుకుని ముందుకెళతామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం హౌసింగ్ పాలసీ ప్రకారం అర్బన్ ప్రాంతంలో రెండు సెంట్లు ఇస్తున్నామని, శెట్టిపల్లి వారికి ఒకటిన్నర సెంట్ ఇస్తే అన్యాయం జరుగుతుంది కనుక వారికి కూడా రెండు సెంట్లు ఇచ్చే విధంగా ప్రజా ప్రతినిధులకు తెలుపగా. ముఖ్యమంత్రి కూడా రెండు సెంట్లు ఇవ్వాలని ఆదేశించడంతో గత నవంబర్లో గౌరవ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ శెట్టిపల్లి వాసులను కలిసి అతి త్వరలోనే సమస్యను పరిష్కారం చేస్తామని ప్రజలకు తెలపడం జరిగిందని అందులో భాగంగానే సమస్యను పరిష్కరించే విధంగా జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని అన్నారు. జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు, రెవెన్యూ శాఖ మంత్రివర్యులు కృషి చేశారని, ఆయన చేసిన కృషి ఫలితంగా కూడా త్వరగా శెట్టిపల్లి సమస్య పరిష్కారం అయిందని అన్నారు. అదేవిధంగా రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రెటరీ సహాయ సహకారాలు అందించారని తెలిపారు. సుమారు 1300 పైచిలకు మందికి రెండు సెంట్లు స్థలం వచ్చే అవకాశం ఉందని. మిగిలిన వారికి కూడా రెండు సెంట్లు కేటాయిస్తామని అన్నారు. 2500 మంది కుటుంబాలు దీని ద్వారా లబ్ధి పొందుతారని తెలిపారు. ప్రస్తుతం శెట్టిపల్లి లో స్క్వేర్ యార్డ్ కి 20000 మార్కెట్ ధర పలుకుతోందని 225 ఎకరాలకి 2000 కోట్లు ప్రాపర్టీకి రిజిస్ట్రేషన్ కి చర్యలు చేపడుతున్నామని అన్నారు. నిన్న జరిగిన క్యాబినెట్ మీటింగ్ సమావేశంలో శెట్టిపల్లి సమస్య పరిష్కరించామని రెండు రోజుల్లో జీవో వచ్చే అవకాశం ఉందని అన్నారు. మొదట తుడా కు కేటాయించిన 65 ఎకరాల్లో ఇన్ఫ్రాస్ట్రక్చర్ పనులన్నీ మొదలుపెట్టి తర్వాత 30 నుండి 40 రోజులలో అక్టోబర్ 15 కల్లా పనులు పూర్తి చేసుకొని రెవెన్యూ, జిల్లా ఇన్చార్జి మంత్రుల సమక్షంలో త్వరలో పట్టాలు పంపిణీ చేస్తామని అన్నారు. శెట్టిపల్లె భూ సమస్య పరిష్కారంలో శెట్టిపల్లి వాసుల శ్రమ కూడా ఎంతో ఉందని అన్నారు. ఒక మోడల్ టౌన్షిప్ ను అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి ఆలోచిస్తున్నారని అన్నారు.

తిరుపతి శాసనసభ్యులు మాట్లాడుతూ శెట్టిపల్లె వాసులు ఐదు దశాబ్దాల కలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు నెరవేర్చారని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ లు భూ సమస్యను నేరుగా ప్రజల నుంచే తెలుసుకునేందుకు శెట్టిపల్లిని గతంలో సందర్శించడం జరిగిందని ఆయన చెప్పారు. సుమారు 2400 మంది భూ యజమానులకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వ నిర్ణయంతో లబ్ది చేకూరిందని ఆయన తెలిపారు. దీంతో శెట్టిపల్లి వాసులకు దసరా ముందే వచ్చినట్లయిందని ఆయన చెప్పారు. ల్యాండ్ పూలింగ్ విధానంతో నాలుగు సెంట్లు భూమి కలిగిన సుమారు పదిహేడు వందల మందికి రెండు సెంట్లు భూమి కేటాయించాలని మంత్రివర్గ సమావేశం నిర్ణయించడం సంతోషకరమని ఆయన తెలిపారు. ప్లాట్ యజమానులకు, రైతులకు వారికి కేటాయించిన నిష్పత్తిలో భూ కేటాయింపులు జరుగుతాయని ఆయన చెప్పారు. తుడా కు కేటాయించిన 65 ఎకరాల్లో లే అవుట్ లు నిర్మించి శెట్టిపల్లిని అన్ని విధాల అభివృద్ధి చేసి చూపిస్తామని ఆయన స్పష్టం చేశారు. గత ఐదేళ్ళ వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంలో తుడా నుంచి మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోకి శెట్టిపల్లిని మార్చి భూములు కొట్టేయాలని ఆ పార్టీ నాయకులు ప్రయత్నించారని ఆయన ఆరోపించారు. కానీ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం శెట్టిపల్లి భూ సమస్యను శాశ్వత ప్రాతిపదికన పరిష్కరించిందనీ చెప్పారు. మునిసిపల్ కమిషనర్ మాట్లాడుతూ శెట్టిపల్లి గ్రామ ప్రజలకు అన్ని వసతులతో కూడిన లేఔట్ ను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. వారికి అన్ని సౌకర్యాలతో కలిపి ఇళ్ల పట్టాలను త్వరలోనే మంజూరు చేస్తామని అన్నారు. తుడా చైర్మన్ మాట్లాడుతూ శెట్టిపల్లి అనునది అన్ సెటిల్డ్ ఇనామ్ ఎస్టేట్ విలేజ్. ఈ విలేజ్ సెటిల్మెంటు 1979 నుంచి పెండింగ్లో ఉంది. శెట్టిపల్లి గ్రామంలో ఏళ్ల తరబడి పరిష్కారానికి నోచుకోని భూముల విషయంలో గత వైసీపీ ప్రభుత్వం దానిపైన ఎటువంటి చర్యలు తీసుకోకుండా వదిలేయడం జరిగింది. ఎందరో ఫ్లాట్స్ కొనుగోలుదారులకు, రైతులకు ఆవేదన మిగిల్చిందని విమర్శించారు. ఈ శెట్టిపల్లి భూముల సమస్యల పరిష్కరించాలని దృఢ సంకల్పంతో తాను తుడా చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన మొదటి రోజు ఆ భూముల్లో పర్యటించి సమస్యను పూర్తిగా తెలుసుకోవడం జరిగిందన్నారు. తాను అప్పుడే రైతులకు ఫ్లాట్స్ కొనుగోలుదారులకు ఈ సమస్యను మూడు నెలల్లో పరిష్కరిస్తామని హామీ ఇచ్చాను. ఇచ్చిన మాట ప్రకారం గత రెండు రోజులుగా విజయవాడలోనే వుండి క్యాబినెట్ సమావేశం అజెండాలో శెట్టిపల్లి అంశం లేదని తెలుసుకొని తాను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో చర్చించి శెట్టిపల్లి భూ సమస్యను అదనపు అజెండాలో చేర్చడం జరిగిందని వివరించారు సుమారు 227 ఎకరాల భూమిని లబ్ధిదారులకు ఇచ్చి లేఔట్ లు వేసి డ్రైనేజీ, రోడ్లు, త్రాగునీరు, కరెంటు సౌకర్యం అభివృద్ధి చేస్తామన్నారు. 2019లో జీవో నెంబర్ 60 ప్రకారం జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, తుడా వైస్ చైర్మన్, ఆర్డిఓ, తహసిల్దార్, తో కమిటీ వేశారు. ఈ కమిటీ నివేదిక ద్వారా జీవో నెంబర్173 ను రెవెన్యూ యక్ట్ ప్రకారం 2019 జారీ చేశారు. ఈ జీవో ప్రకారం హౌస్ ఫ్లాట్స్ దారులకు50శాతం, గవర్నమెంట్ కు 50 శాతం,రైతులకు 30% గవర్నమెంట్ కు 70% ప్రకారం నిర్ణయం తీసుకున్నారని తెలిపారు.హౌస్ ప్లాట్స్ దారులు 2320 మంది. వ్యవసా రైతులు 248 మందిగా నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ భూముల్లో తుడాకు 65 ఎకరాలు కేటాయించడం జరిగింది. దీని ద్వారా సమకూరు ఆదాయంతో లబ్ధిదారులకు ఇవ్వవలసిన 227 ఎకరాలను అభివృద్ధి చేసి అతి త్వరలో లబ్ధిదారులకు ఫ్లాట్లను అందజేసి వారి ముఖాలలో చిరునవ్వున చూస్తామని చేశారు.

# కచ్చపి ఆడిటోరియంలో గురుపూజోత్సవ సాంస్కృతిక వేడుకలు

**●గురుపూజోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్**

**●ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించిన జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్**





గురుపూజోత్సవ దినోత్సవ సందర్భంగా విద్యాబుద్ధులు నేర్పించిన గురువులను స్మరించుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. శుక్రవారం ఉదయం ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక కచ్చపి ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన గురుపూజోత్సవ వేడుకలకు తిరుపతి శాసన సభ్యులు ఆరణి శ్రీనివాసులు, నగరి నియోజకవర్గం శాసనసభ్యులు భాను ప్రకాష్, శాప్ చైర్మన్ రవి నాయుడు, యాదవ్ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్ర కోటి సదా శివం, గ్రీన్ అండ్ బ్యూటిఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ, డిప్యూటీ మేయర్ లు ముద్ర నారాయణ, ఆర్సి మునికృష్ణ, జిల్లా విద్యా శాఖ అధికారి కె వి న్ కుమార్, అడిషనల్ కో ఆర్డినేటర్ సమగ్ర శిక్ష గౌరీ శంకర్ రావుతో కలిసి జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ ముఖ్య అధితిగా పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర, దేశ ప్రగతిలోనూ ఉపాధ్యాయుల యొక్క సహకారం ఎంతో ఉందని తెలిపారు. ప్రతి ఒక్క విద్యార్థిని కూడా ఉపాధ్యాయులు వృత్తిపరంగా కాకుండా విద్యార్థుల పట్ల వ్యక్తిగత శ్రద్ధ ఉన్నప్పుడు వారి మధ్య బంధం కూడా పెరుగుతుందని, వారి సమస్యలను చెప్పుకుంటారని తెలిపారు. విద్యార్థులకు చదువు పట్ల నమ్మకం పెరిగి వాళ్ళ ప్రవర్తనలో కూడా మార్పు వచ్చేలా ప్రేరణ కలిగించే బాధ్యత ఉపాధ్యాయుల్లో ఉంటుందని తెలిపారు. వినూత్నతంగా ఉపాధ్యాయులు కొత్త బోధనా పద్ధతులు అవలంబించి విద్యార్థులకు పాఠాలు చెప్పడం వలన దీర్ఘకాలిక లక్ష్యాన్ని కలిగి ఉంటారన్నారు. పాటశాలలో క్రియాశీలక వాతారవరణాన్ని ఉపాధ్యాయులు మాత్రమే తీసుకు రాగలరని తెలిపారు. ఉపాధ్యాయులందరూ ఒక గ్రూప్ గా చర్చించుకుని స్కూల్ అభివృద్ధి కోసం పాటుపడినట్లయితే మంచి ఫలితాలు సాధించగలుగుతారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వము ఎన్నో వినూత్నమైన కార్యక్రమాలు చేపడుతోందని 50 కోట్ల బడ్జెట్ కేవలం విద్యాభివృద్ధి కోసం ఖర్చు పెడుతూ ఉందని అన్నారు. ప్రతి క్లాస్కు ఒక టీచర్ ఉండాలనేదే ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశం అని తదనం గుణంగానే మోడల్ స్కూల్ ఫౌండేషన్ స్కూల్ ఏర్పాటు కోసం కృషి చేస్తున్నారని అన్నారు. ఉపాధ్యాయులందరూ చాలా కష్టపడి పని చేస్తున్నారని, విద్యార్థులందరికి రోల్ మోడల్ గా ఉండాలని తెలిపారు. పదవ తరగతి పరీక్షల్లో కూడా మంచి ఫలితాలు రావడం జరిగిందని ఇంకా మెరుగైన ఫలితాలు వచ్చేలా కృషి చేయాలని తెలిపారు.

ఎమ్మెల్యే మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణ గారి పుట్టినరోజు సందర్భంగా జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. సర్వేపల్లి రాధాకృష్ణ ఒక తత్వవేత్త ఉపాధ్యాయ వృత్తికి, రాష్ట్రపతిగా దేశానికి వన్నె తెచ్చిన నాయకుడన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణ గారి పుట్టినరోజును ఉపాధ్యాయ దినోత్సవం ఒక ఆనవాయితీగా వచ్చిందన్నారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి విద్యా వ్యవస్థను ముందుకు తీసుకెళుతున్నారని తెలిపారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి వర్యులు మెగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ నియామకాలు చేపట్టారని తెలిపారు. నగరి శాసనసభ్యులు మాట్లాడుతూ సమాజాన్ని జాగృతి చేయడంలో ఉపాధ్యాయులే కీలకం- భావి తరాలకు దిశ, దశా నిర్దేశించే వారు ఉపాధ్యాయులే అని తెలిపారు. మెరుగైన విద్యను అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వము పని చేస్తోందని తెలిపారు. ప్రభుత్వ పాటశాలలో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండ ఉపాధ్యాయ కొరత లేకుండా ఉపాధ్యాయుల నియామకాలను చేపట్టిందని తెలిపారు. విద్యార్థులను భావితరాలు గుర్తించే విధంగా బాగస్వామ్యులను చేయడం ఉపాధ్యాయుల భాధ్యతని, దానికి తగిన విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు. అందరికి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. శాప్ చైర్మన్ మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణ గారి జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా గురువులను గౌరవించుకోవడం అనేది జరుగుతోందని అని తెలిపారు. సమాజం, రాష్ట్రం అభివృద్ధి చెందాలన్న ఉపాధ్యాయుల యొక్క కృషి ఎంతైనా ఉందని తెలిపారు. విద్యార్థులను బావీ భారత పౌరులుగా తీర్చే బాధ్యత తీసుకున్న గురువులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నానన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యారంగంలో అనేక సంస్కరణలు తీసుకొని వచ్చారని అందులో భాగంగానే మెగా డి.ఎస్.సి ద్వారా ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టారని తెలిపారు. ఉపాధ్యాయులు పాఠాలే కాకుండా విద్యార్థులను సాంస్కృతికంగా క్రీడా పరంగా వారిని ప్రోత్సహించి ఉన్నత స్థానంలో నిలపాలన్నారు.

యాదవ్ కార్పొరేషన్ చైర్మన్ మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని జరుపుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. ప్రతి విద్యార్థి కూడా గురువులను స్మరించుకోవడం గురువు చెప్పిన దాన్ని పాటించి ప్రతి ఒక్కరు కూడా వారు అనుకున్న రంగాలలో ముందుకు వెళ్లాలని తెలిపారు. ఒకటవ తరగతి నుంచి విద్యాభ్యాసం పూర్తయ్యే వరకు గురువులు చూపించిన బాటలో నడుస్తూ అనేక రంగాల్లో ముందుకు వెళుతున్న ఎంతోమంది మనం చూస్తున్నామని గురుపూజోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయ ఉపాధ్యాయులు ప్రశాంత పత్రాలు అందుకుంటున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని తెలిపారు.

నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణ ఒక తత్వవేత్త ఒక రాజకీయ వేత అని ఆయన పుట్టిన రోజును ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవాలని ఆయన సూచించిన బాటలో ఈరోజు భారతదేశం అంతట ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు. కత్తి కన్నా కలం మిన్న అని అన్నారు. తల్లి మనకు జన్మనిస్తే తండ్రి మనకు బతుకు మార్గం చూపిస్తాడని ఈ సమాజంలో మనిషి ఏ విధంగా జీవించాలి అనేది మంచి పౌరులుగా తీర్చిదిద్దేలా త్యాగం చేసేవారు ఒక గురువే అని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యా వ్యవస్థలో అనేక మార్పులు సంస్కరణలు తీసుకొని వచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్తమ ఉపాధ్యాయులను జిల్లా కలెక్టర్ ఎం.ఎల్.ఏ తో కలిసి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష సీఎంవో సురేష్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ సంబంధం పెట్టుకున్నాడని.. భర్తను చంపిన భార్య

అమలాపురం: అక్రమ సంబంధం పెట్టుకున్నాడన్న కోపంతో ఓ భార్య తన భర్తను హతమార్చింది. ఈ ఘటన బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురం మండలం నడిపూడిలో చోటు చేసుకుంది. ఆర్టీసీలో చెకింగ్ అధికారిగా పని చేస్తున్న దొమ్మేటి రాంబాబు వేరొకరితో అక్రమ సంబంధం పెట్టుకున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే భార్య అతడి తలపై ఇనుపరాడ్డుతో దాడి చేసి చంపినట్లు సమాచారం. ఈ మేరకు అమలాపురం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు



## విమానం ఎమర్జెన్సీ ల్యాండింగ్.. ఏమిటీ 'పాన్-పాన్' సిగ్నల్?

దిల్లీ నుంచి ఇందౌర్ బయలుదేరిన ఎయిరిండియా ఎక్స్ప్రెస్ విమానం ఇంజిన్లో సాంకేతిక సమస్య తలెత్తింది. దీంతో ఎమర్జెన్సీ ప్రకటించిన పైలట్.. 'పాన్-పాన్' కాల్తో స్థానిక ఏటీసీని అప్రమత్తం చేశారు. చివరకు విమానం సురక్షితంగా ల్యాండింగ్ కావడంతో సిబ్బంది, ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. ఆ సమయంలో విమానంలో 161 మంది ప్రయాణికులు ఉన్నట్లు తెలిసింది.

దిల్లీ నుంచి ఎయిరిండియా ఎక్స్ప్రెస్ IX 1028 విమానం.. 161 ప్రయాణికులతో ఇందౌర్ బయలుదేరింది. గాల్లో ఉండగానే ఓ ఇంజిన్ ఆయిల్ ఫిల్టర్లో సమస్య ఉన్నట్లు పైలట్ గుర్తించారు. వెంటనే ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్కు పాన్-పాన్ సిగ్నల్ ఇచ్చారు. ప్రామాణిక నిర్వహణ విధానానికి అనుగుణంగా గ్రౌండ్ సిబ్బంది ఏర్పాట్లు చేశారు. 20 నిమిషాల ఆలస్యమైనప్పటికీ.. చివరకు విమానం సురక్షితంగా ల్యాండ్ అయ్యింది. సమస్య గురించి తెలియగానే అత్యవసర బృందాలను సిద్ధంగా ఉంచామని ఎయిర్ ఇండియా ఎక్స్ప్రెస్ వెల్లడించింది. ఇటువంటి సవాళ్లను ఎదుర్కోవడంలో తమ పైలట్లు ఉత్తమ శిక్షణ కలిగి ఉన్నారని తెలిపింది.పాన్-పాన్ సిగ్నల్ అనేది సముద్రయానం, వైమానిక కమ్యూనికేషన్ వ్యవస్థలో భాగం. ఇదో ఎమర్జెన్సీ సందేశం. విమానయానంలో ఇది అత్యవసర పరిస్థితిని సూచించినప్పటికీ.. మేడే సిగ్నల్ అంత తీవ్ర పరిస్థితి కాదు. ప్రయాణికులకు, సిబ్బందికి ప్రాణాపాయ స్థితి లేకున్నా.. సాయం కావాలని విజ్ఞప్తి చేసే ఓ సందేశం. పైలట్ 'పాన్-పాన్' సిగ్నల్ ఇచ్చారంటే.. ఏటీసీ లేదా గ్రౌండ్ సర్వీసు నుంచి తక్షణ సాయం అవసరమని అర్థం. పైలట్ నుంచి అందుకున్న వెంటనే అంబులెన్సులు,

## టిడిపిలో హెూరాహెూరి వర్గ పోరు





**దమ్ముంటే స్థానిక ఎలక్షన్లో మీ చెత్త చూపించండి అంటున్న టిడిపి ఎస్సీ నాయకులు**

పెళ్లకూరు సెప్టెంబర్ 4 (సదా మీకోసం)

పెళ్లకూరు మండలంలోని కొత్తూరు గ్రామం వద్ద ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాలవద్ద శుక్రవారం పెళ్లకూరు ఎస్సీ నాయకుడు పునబాక .పోలయ్య ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది, ఈ సందర్భంగా పోలయ్య,సుబ్ర మణ్యం , పరుశురాం లు మాట్లాడూ ఛూ మండల ప్రెసిడెంట్ పదవి 36 సంవత్సరాలు కష్టపడి తెలుగు దేశంపార్టీకి సేవసేసి గత అసెంబ్లీ ఎన్నికల్లో బీసీ, ఎస్సీ,నాయకులు కార్యకర్తలు కలిసి64 వేలు వైయస్ ఆర్ సీపీ మెజారిటీని అధిగమించి 30వేలు ఓట్ల మెజారిటీకి కృషి చేసిన ఘనత బీసీ, ఎస్ సి నాయకులది కాదా అని వారు ప్రశ్నించారు, నిరంతరం ఇంచార్జ్ పై అధిష్టానానికి సాడిలు చెప్పడం మానుకోవాలని, ఐదు ఆరు మంది అగ్రవర్ణాల నాయకులు బీసీల నాయకత్వాన్ని జీర్ణించుకోలేకపోతున్నారని ఇది ఇలానే కొనసాగితే అధిష్టానానికి సమాచారం ఇవ్వడం మాకు తెలుసునని, ఈ విధానం మారకపోతే పరిణామాలు వేరేలా ఉంటాయని హెచ్చరిస్తూ కలిసి పని చేద్దాం పార్టీని బలోపేతం చేద్దామని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో పునబాక పోలయ్య, సి ఎన్ పేట .సుబ్రహ్మణ్యం, పరుశురాం, చంద్ర, మాజీ ఎంపీటీసీ రమణయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ రమణయ్య లు పాల్గొన్నారు.

## వేమిరెడ్డిని కలిసిన కప్పిర దంపతులు

**వేర్ హౌస్ కార్పొరేషన్ డైరెక్టర్ కప్పిర శ్రీనివాసులు, రేవతి మర్యాదపూర్వక భేటీ**


**నియామకంలో సహకరించినందుకు నారాయణ, వేమిరెడ్డిలకు ధన్యవాదాలు**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వేర్ హౌస్ కార్పొరేషన్ డైరెక్టర్గా నియమితులైన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కప్పిర శ్రీనివాసులు, కప్పిర రేవతి దంపతులు శుక్రవారం వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. స్థానిక హరినాధపురంలోని నారాయణ కార్యాలయంలో వేమిరెడ్డిని కలిసి పుష్పగుచ్ఛాలు, శాలువాతో సత్కరించి సన్మానించారు.

వేర్ హౌస్ కార్పొరేషన్ డైరెక్టర్గా తనను నియమించడంలో సహకరించిన మంత్రి నారాయణకు, వేమిరెడ్డికి కప్పిర దంపతులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 50వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## టిల్ హార్ట్స్" సినిమా ప్రేక్షకులందరి మనసు గెలుచుకోవాలంటూ మూవీ టీమ్ కు బెస్ట్ విశెస్ అందించిన స్టార్ హీరో విజయ్ దేవరకొండ




మౌళి తనూజ్, శివానీ నాగరం హీరో హీరోయిన్లుగా నటించిన మూవీ "లిటిల్ హార్ట్స్". ఈ రోజు గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వచ్చిన ఈ సినిమా అన్ని కేంద్రాల నుంచి సూపర్ హిట్ టాక్ తో ఘన విజయాన్ని సొంతం చేసుకుంది. తాజాగా "లిటిల్ హార్ట్స్" సినిమాకు బెస్ట్ విశెస్ అందించారు స్టార్ హీరో విజయ్ దేవరకొండ. తనకు ఇష్టమైన టీమ్ ఈ చిత్రానికి పనిచేసిందని, "లిటిల్ హార్ట్స్" సినిమా ప్రేక్షకులందరి మనసు గెలుచుకోవాలని విజయ్ తన ట్వీట్ లో పేర్కొన్నారు. త్వరలోనే "లిటిల్ హార్ట్స్" సినిమా చూస్తానని విజయ్ దేవరకొండ తెలిపారు.

"లిటిల్ హార్ట్స్" చిత్రాన్ని ఈటీవీ విన్ ఒరిజినల్ ప్రొడక్షన్ బ్యానర్ పై దర్శకుడు సాయి మార్తాండ్ రూపొందించారు. "90%o% మిడిల్ క్లాస్ బయోపిక్" ఫేమ్ డైరెక్టర్ ఆదిత్య హాసన్ "లిటిల్ హార్ట్స్" మూవీకి నిర్మాతగా వ్యవహరించారు. ఈ సినిమాను నిర్మాతలు బన్నీ వాస్, వంశీ నందిపాటి థియేట్రికల్ రిలీజ్ చేశారు.

నటీనటులు - మౌళి తనూజ్, శివానీ నాగరం, రాజీవ్ కనకాల, ఎస్ ఎస్ కాంచి, అనిత చౌదరి, సత్య కృష్ణన్, తదితరులు

టెక్నికల్ టీమ్

రచన, దర్శకత్వం - సాయి మార్తండ్

ప్రొడ్యూసర్ - ఆదిత్య హాసన్

పీఆర్ఓ - జీఎస్ కే మీడియా (సురేష్ - శ్రీనివాస్)

మ్యూజిక్ - సింజిత్ యెర్రమల్లి

సినిమాటోగ్రఫీ - సూర్య బాలాజీ

ఎడిటర్ - శ్రీధర్ సొంపల్లి

ఆర్ట్ డైరెక్టర్ - దివ్య పవన్

ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్స్ - వినోద్ నాగుల, మురళి పున్న

## తమన్నా తొలి గురువు ఆయనే.. వెబ్‌సిరీస్‌తో అలరించనున్న కాంబో!



ఇంటర్నెట్ డెస్క్: సుదీర్ఘ ప్రస్థానమున్న హీరోయిన్లలో తమన్నా ఒకరు. 20 ఏళ్ల కెరీర్‌లో తొలిసారిగా తన గురువు గురించి మాట్లాడారు. ఆయనతో కలిసి తాజాగా ఓ వెబ్‌సిరీస్‌లోనూ నటించారామె. టీచర్స్ డే సందర్భంగా ఆ విశేషాలివీ..



నటనలో తమన్నాకు తొలి గురువు మరెవరో కాదు బాలీవుడ్ నటుడు నీరజ్ కబీ . తెలుగు సినిమా 'సీతారామం'లోనూ ఆయన నటించారు. తమన్నా, డయానా పెంటీ ప్రధాన పాత్రల్లో రూపొందిన వెబ్‌సిరీస్ 'డు యూ వనా పార్ట్‌నర్'లో నీరజ్ యాక్ట్ చేయడం విశేషం. నాటి రోజులు గుర్తుచేసుకుంటూ.. నీరజ్‌తో కలిసి నటించడంపై తమన్నా ఆనందం వ్యక్తం చేశారు. 13 ఏళ్ల వయసులో నీరజ్ వద్ద నటనలో శిక్షణ తీసుకున్నానని, ఆయన ఫీజు కూడా తీసుకోలేదని తెలిపారు. తనతో సహా 13 మంది ఆయన వద్ద శిక్షణ పొందామని, అందరూ చిత్ర పరిశ్రమలో ఉన్నారని చెప్పారు.

తమన్నా గురించి నీరజ్ మాట్లాడుతూ.. "అప్పట్లో వర్క్‌షాప్స్ నిర్వహించేవాళ్లం. తమన్నా సీరియస్‌గా వర్క్ చేసేది. ఆ కష్టమే ఆమెను ఈ స్థాయికి తీసుకొచ్చింది" అని కొనియాడారు. కొత్తగా వ్యాపారం ప్రారంభించిన ఇద్దరు స్నేహితురాళ్లు ఎలాంటి సవాళ్లు ఎదుర్కొన్నారన్న పాయింట్‌తో తెరకెక్కిన సిరీస్ 'డు యూ వనా పార్ట్‌నర్'. అర్చిత్ కుమార్, కాలిన్ సంయుక్తంగా తెరకెక్కించిన ఈ సిరీస్ సెప్టెంబరు 12 నుంచి ఓటీటీ 'అమెజాన్ ప్రైమ్ వీడియో' లో స్ట్రీమింగ్ కానుంది.

## వేల ఫోన్ కాల్స్ వస్తున్నాయి.. రెస్టరంట్ మూసివేతపై క్లారిటీ ఇచ్చిన శిల్పా శెట్టి

తన 'బాస్టియన్' రెస్టరంట్‌ను మూసేస్తున్నట్లు శిల్పాశెట్టి ప్రకటించిన విషయం తెలిసిందే. ఫేమస్ రెస్టరంట్‌ను మూసివేస్తున్నట్లు ప్రకటించడంతో బుధవారం ఈ వార్త వైరల్‌గా మారింది. తాజాగా దీనిపై ఆమె క్లారిటీ ఇచ్చారు. తన ప్రకటన అనంతరం వేల మంది ఫోన్లు చేశారని తెలిపారు.

ముంబయిలోని బాంద్రాలో ఉన్న పెద్ద రెస్టరంట్‌లలో ఒకటైన 'బాస్టియన్'ను మూసివేస్తున్నట్లు శిల్పా సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. తాజాగా దీనిపై స్పష్టతనిచ్చారు. రెస్టరంట్‌పై ప్రజల ప్రేమ చూసి ఎంతో ఆనందంగా ఉందన్నారు. "నేను బాస్టియన్‌ను పూర్తిగా మూసివేయడం లేదని మీ అందరికీ హామీ ఇస్తున్నాను. ఈ రెస్టరంట్ మూతపడదు. మేం ఒక అధ్యాయాన్ని ముగించామంతే. కొత్తగా మీ ముందుకువస్తుంది. దక్షిణ భారతదేశంలో మంగుళూరు వంటకాలు మీకు రుచి చూపిస్తుంది. దీన్ని 'బాస్టియన్ బీచ్ క్లబ్' పేరుతో జుహులో తెరవనున్నాం. ఎన్ని బ్రాంచ్‌లు తెరిచినా ఈ బాంద్రాలోని రెస్టరంట్ మాత్రమే వాటికి మూలం. ఇది ఎప్పటికీ ప్రత్యేకమే. దీన్ని పూర్తిగా మూసివేస్తాం అనే ప్రచారంలో నిజం లేదు. అక్టోబర్‌లో దీన్ని మేం జుహులో ప్రారంభిస్తాం" అని క్లారిటీ ఇచ్చారు.

'ముంబయిలో 'బాస్టియన్' రెస్టరంట్‌కు మంచి పేరు ఉంది. దీన్ని మూసివేస్తున్నట్లు ప్రకటించడంతో అందరూ ఆశ్చర్యపోయారు. "బాస్టియన్' లెక్కలేనన్ని జ్ఞాపకాలను అందించింది. ఎన్నో మర్చిపోలేని క్షణాలను ఇచ్చింది. ఎన్నో ఆనందాలను పంచిన ఈ వేదిక ఇకపై మూతపడనుంది. చివరిసారిగా గురువారం వేడుక నిర్వహిస్తున్నాం" అని శిల్పా పేర్కొనడంతో ఈ విషయం వైరల్‌గా మారింది. నెట్టింట అనేక కథనాలు వెలువడ్డాయి. తాజాగా దీనిపై ఆమె క్లారిటీ ఇవ్వడంతో దీనికి ఫుల్‌స్టాప్ పడింది.



## సినిమా టికెట్లపై జీఎస్టీ తగ్గింపు.. ప్రధాని మోదీకి నాగ్ అశ్విన్ కీలక విజ్ఞప్తి



సినిమా టికెట్లకు సంబంధించిన జీఎస్టీపై ప్రధాని మోదీ కి టాలీవుడ్ ప్రముఖ దర్శకుడు నాగ్ అశ్విన్ కీలక విజ్ఞప్తి చేశారు. జీఎస్టీ సంస్కరణలు స్వాగతించదగినవని పేర్కొన్న ఆయన.. 5శాతం జీఎస్టీని రూ.100 కాకుండా రూ.250 లోపు ఉండే టికెట్లకు పెడితే మరింత మేలు చేకూరుతుందని అభిప్రాయపడ్డారు. రూ.100 టికెట్ ధరలుండే థియేటర్లు చాలా తక్కువగా ఉన్నాయని పేర్కొన్నారు. ఇండస్ట్రీ, థియేటర్ల అభివృద్ధికి, మిడిల్ క్లాస్ ఆడియన్స్ ఎక్కువ సంఖ్యలో థియేటర్లకు వచ్చేందుకు రూ.250 లోపు టికెట్లకు జీఎస్టీని తగ్గించడం ఎంతో అవసరమన్నారు. ఇటీవల రూ.100లోపు ఉండే టికెట్లపై ఉన్న 12 శాతం జీఎస్టీని.. కేంద్రం ఇటీవల 5 శాతానికి తగ్గించిన సంగతి తెలిసిందే.

## 'కాంతార: చాప్టర్ 1' కోసం రిషబ్ సాహసం..



కన్నడ నటుడు రిషబ్ శెట్టి ప్రధాన పాత్రలో నటిస్తోన్న చిత్రం 'కాంతార చాప్టర్ 1' . 2022లో వచ్చిన 'కాంతార'కు ప్రీక్వెల్‌గా ఇది సిద్ధమవుతోంది. రిషబ్ స్వీయ దర్శకత్వంలో ముస్తాబవుతోన్న ఈ సినిమా అక్టోబర్ 2న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. తాజాగా ఈ సినిమా స్టంట్ కొరియోగ్రాఫర్ అర్జున్ రాజ్ ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర కామెంట్స్ చేశారు. ఈ సినిమాలో యాక్షన్ సన్నివేశాలను రిషబ్ స్వయంగా చేశారని తెలిపారు.

"ఒక్క యాక్షన్ సన్నివేశంలో కూడా డూప్ ఉపయోగించలేదు. రిషబ్ రిస్క్ చేసి ఎన్నో స్టంట్స్ చేశారు. ఆయన కెరీర్‌లో ఇప్పటి వరకూ చేయని యాక్షన్ సన్నివేశాలను కూడా డూప్ లేకుండా చేశారు. కత్తి యుద్ధం, గుర్రపు స్వారీలతో పాటు యుద్ధ కళగా ప్రాచుర్యం పొందిన కలరిపయట్టులోనూ శిక్షణ తీసుకున్నారు. నేను ఇప్పటి వరకూ చాలా మంది నటులతో వర్క్ చేశాగానీ రిషబ్‌లాంటి హీరోను చూడలేదు. 'నేను నా శాయశక్తులా ప్రయత్నిస్తాను అని అనడు.. నేను బ్రతికి ఉన్నంత వరకూ దీన్ని చేస్తాను' అని చెబుతాడు. ఆయన ఎంతో మందికి స్ఫూర్తి" అంటూ స్టంట్ కొరియోగ్రాఫర్ అర్జున్ రాజ్ హీరో రిషబ్‌పై ప్రశంసలు కురిపించారు.

లిటిల్ హార్ట్స్.. యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ ఎలా ఉంది?

'కాంతార' రూ. 16 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కి, రూ. 400ం కోట్లు వసూళ్లు చేయడం విశేషం. తొలిభాగం కథ ఎక్కడి నుంచి ప్రారంభమైందో.. దానికి ముందు జరిగిన సంఘటనలను 'కాంతార చాప్టర్ 1' లో చూపించనున్నారు. పంజుర్లికి సంబంధించిన సన్నివేశాలు ప్రీక్వెల్‌లో ఎక్కువగా ఉండనున్నాయి. ముందుగా కన్నడలో విడుదలై హిట్‌గా నిలిచిన 'కాంతార'.. ఆ తర్వాత ఇతర భాషల్లో డబ్ అయిన సంగతి తెలిసిందే. 'కాంతార 2'ను ఒకేసారి అన్ని భాషల్లో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.